ఆంధ్రప్రభ
గుంటూరు
పల్నాడు
సోమవారం
20 నవంబర్ 2023
పేజీలు : 16
https://epaper.prabhanews.com


4లో

ఆటోనగర్‌లో దొంగతనం జరిగిన షాపును పరిశీలిస్తున్న దృశ్యం (ఫైల్)

దొంగలండోయ్..


తెనాలిలో రెండు చోరీలు
ఆటోనగర్‌లో రూ 1.20 లక్షలు దోపిడీ
క్షణ క్షణం.. భయం భయం..
ప్రత్యేక నిఘా పెట్టాం
దొంగలను పట్టుకుంటాం
డిఎస్పీ బి జనార్ధనరావు

చాలా కాలం నుండి పట్టణంలో దొంగతనాలు జరగకపోవటం, గత ఆదివారంరాత్రి ఒకే సారి దొంగలు ఐదు షాపులను టార్గెట్ చేయటంతో వ్యాపారులు అందోళనలో ఉన్నారు. షాపు నిర్వాహ కుడు సురేష్ గత సోమవారం ఉదయం ఇరుగుపోరుగువారు ఇచ్చిన సమాచారంతో షాపుకు చేరుకుని లోపలికిప్రవేశించి షాపులోని సిసి కెమెరాల పుటేజిలను పరిశీలించి చూడగా ఒక్క వ్యక్తే చోరీకి ప్రయత్నించారిని తెలపటం గమనార్హం. (తెనాలి, ప్రభన్యూస్)



ఏటీఎం..!

- మందు రెడీ బాబు వినుకొండలో..
- రాత్రి లేదు పగలు లేదు.. ఎనీటైం నైంటీ సరే..
- క్వార్టర్ కు రూ. 70లే అదనం
- అంతా సిండికేట్ మయం
- ప్రభుత్వ ఖజానాకు భారీగా గండి
- ప్రభుత్వ వైన్స్ తీసేలోపు వేలల్లో వ్యాపారం
- ఎక్సైజ్ అధికారుల చోద్యం



ప్రజలకు కావలసిన అత్యవసర సర్వీసులు అందుబాటులో ఉన్నా లేకున్నా వినుకొండ పట్టణంలో బార్ అండ్ రెసారెంట్లు మాత్రం 24/7 అందుబాటులో ఉంటు న్నాయి. తెల్లారక ముందే తెరిచే దుకాణాలు, అర్ధరాత్రి దాటాక మోసే షాపులు ఏవంటే బార్ అండ్ రెస్టారెంట్లనే చెప్పాలి. ప్రభుత్వ నిబంధనలు కాగితాలకే పరిమితం కావడం ఎక్సైజ్ అధికారులు మామూళ్ల మత్తులో జోగుతుండడంతో మద్యం వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా నడుస్తుందనే విమర్శలు ఉన్నాయి. తెల్లవారుజామున నాలుగు గంటలకు తీస్తున్న బార్ అండ్ రెస్టారెంట్లు అర్ధరాత్రి ఒంటిగంట దాటాకే కొంత విరామమిస్తూ ప్రభుత్వ నిబం ధనలకు పాతర వేస్తున్నా అధికారులు చోద్యం చూస్తున్నారు.

(వినుకొండ, ప్రభన్యూస్)

4లో

పంచారామాల భక్తులతో కిక్కిరిసిన అమరేశ్వరాలయం



జల్లు స్నానాలు ఆచరిస్తున్న దృశ్యం

కృష్ణానదిలో భక్తుల పుణ్యస్థానాలు

పూర్తి వివరాలు 16వ పేజీలో

ముమ్మరంగా వరి కోతలు


12లో

ముమ్మరంగా రైతులు వరి పంటను హార్వెస్ట్ చేయటం ప్రారంభించారు. మండల పరిధిలోని పలు గ్రామాలలో వరి పంట అత్యధిక దిగుబడిని ఇస్తుందని రైతులు ఆశిస్తున్నారు. వాతావరణం రైతులకు అనుకూలించి నట్లయితే చేతికొచ్చిన పంట రైతు కష్టం ఫలిస్తుందని భావిస్తున్నారు. మధ్య దళారులు 1700 రూపాయలకు కొనుగోలు చేస్తున్నట్లు రైతులు చెబుతున్నారు. దిగుబడి సుమారు 30 నుండి 40 బస్తాల వస్తుందని అంటున్నారు.

(కొల్లిపర, నవంబర్ 19, ప్రభ న్యూస్)

శివాలయం వద్ద భక్తుల కార్తీక మాస ప్రత్యేక పూజలు



కాకాని శివాలయం వద్ద భక్తుల సందడి

పెదకాకాని నవంబర్19(ప్రభా న్యూస్): పరమశివునికి అత్యంత ప్రీతికర కార్తీక మాసము మొదటి ఆదివారము పెదకాకాని శ్రీ మల్లేశ్వరస్వామి వారి దేవస్థానములో ఆదివారము వేకువజామున నుండే భక్తులు యజ్ఞాలబావి వద్ద భక్తులు పుణ్య స్నానములు ఆచరించి భక్తి శ్రద్ధలతో ఆలయ ప్రాంగములో ప్రదక్షణలు చేసి కార్తీకమాస దీపారాధనలు నిర్వహించినారు. అనంతరము శ్రీ మల్లేశ్వరస్వామి వారికి ప్రత్యేక అభిషేకములు జరిపించుకున్నారు. భక్తులకు ఏ విధమైన అసౌకర్యములు కలుగకుండ ఆలయ అధికారులు, పాలకమండలి వారు ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. క్యూలైనులు ద్వారా భక్తులకు స్వామి వారి దర్శనము తర్వితగతిన అయ్యే విధముగా క్యూలైనులు నడిపారు. కార్తీకమాస మొదటి ఆదివారము భక్తుల రాకతో ఆలయములో కార్తీకమాస సందండి నెలకొంది. ఆలయ సహాయకమీషనరు యన్. శ్రీనివాసరెడ్డి, పాలక మండలి ఛైర్మన్ అమ్మిశెట్టి శివశంకరరావు, సభ్యులు భక్తులకు ఏ విధమైన అసౌకర్యములు లేకుండా దగ్గరుండి పర్యవేక్షించినారు. ఆలయ శానిటేషన్ విషయమై ఎప్పటికప్పుడు ప్రత్యేకశద్ధ వహించారు. శ్రీ స్వామి వారి నిత్య అన్నప్రసాదము భక్తులు అధిక సంఖ్యలో స్వీకరించినారు. ఆలయ ప్రాంగణములో అధిక సంఖ్యలో భక్తులు పొంగళ్ళును స్వామి వారికి నివేదించుకొన్నారు. ప్రభలతో ఆలయ ప్రాంగణములో మేళతాళములతో ప్రదక్షణలు చేసి మ్రొక్కుబడులు తీర్చుకున్నారు. కార్తీకమాస సాయం సంధ్య వేళ అర్చకస్వాములు ప్రత్యేక పూజలు అనంతరము కార్తీక ఆకాశ దీపమును ఏర్పాటు చేసినారు. పోలీసు, ఫైర్, పంచాయితీ శాఖ వారు సహాయ సహాకారములు అందించినారు. పెదకాకాని పోలీసు స్టేషన్ హౌస్ ఆఫీసరు సురేష్ బాబు శాంతి భద్రతలను స్వయముగా పర్యవేక్షించి ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. ఆదివారము వివిధ సేవా రుసుముల ద్వారా రూ.2,80,310/?-లు, ప్రసాదముల విక్రయము ద్వారా రూ. 1,59,000/-, స్పెషల్ దర్శనము రూ.1,20,450/-లు, నిత్య అన్నప్రసాద విరాళములు రూ. 66,080/-ఇతర సేవలు అన్నియూ కలుపుకొని రూ. 6,65,900/-లు (పై తెల్పిన ఆదా యములు అన్నియూ కలుపుకొని) ఆదాయము వచ్చినదని ఆలయ సహాయ కమీషనరు యన్. శ్రీనివాసరెడ్డి తెలిపారు.

చంద్రబాబుపై సజ్జల కుట్రపూరిత ఆరోపణ

- సత్తెనపల్లి టీడీపీ లీగల్ సెల్ నాయకులు



మాట్లాడుతున్న టీడీపీ లీగల్ సెల్ నాయకులు

సత్తెనపల్లి, నవంబర్19(ప్రభన్యూస్): చంద్రబాబు పై సజ్జల ది కుట్రపూరిత ఆరోపణలని సత్తెనపల్లి తెలుగుదేశం పార్టీ లీగల్ సెల్ న్యాయవాదులు ఆరోపించారు. ఆదివారం పట్టణంలోని స్థానిక ప్రజావేదికలో ఏర్పాటు చేసిన సమావేశంలో తెలుగుదేశం పార్టీ పల్నాడు జిల్లా అధికార ప్రతినిధి సీనియర్ న్యాయవాది పూజల వెంకట కోటయ్య మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు ఆరోగ్యం పై డాక్టర్లు ఇచ్చిన వైద్య నిర్ధారణకు వ్యతిరేకంగా ప్రజలను ప్రభుత్వాన్ని తప్పుదారి పట్టిస్తూ ఏ మాత్రం వైద్య పరిజ్ఞానం లేని సజ్జల రామకృష్ణారెడ్డి చంద్రబాబు వైద్యం గురించి మాట్లాడటం కుట్ర పూరిత ఆరోపణ అని అదేవిధంగా సజ్జల ప్రభుత్వానికి ఎటు వంటి సలహాదారుడో వైకాపా ప్రభుత్వం చెప్పాలని, ప్రతిపక్ష నేతను తప్పుడు కేసులలో ఇరికించి ప్రాణాలను సైతం తీసే విధంగా ప్రవర్తించడం హేయమైన చర్య అని, సజ్జల పదేపదే తప్పుడు ప్రకటనలు చేస్తున్నందున పదవికి అనర్హుడని, తనపై సభా హక్కుల క్రింద చర్యలు తీసుకోవాలని, ఈ విషయమై సజ్జల పదవి నుండి తప్పుకోవాలని, లేదంటే గవర్నర్ స్పందించి సజ్జలని తొలగించాలని వారు డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో దివ్వెల శ్రీనివాసరావు, కొల్లా వెంకటేశ్వరావు, బొక్క సంగీతరావు పాల్గొన్నారు.

ప్రత్తిపాడు అసెంబ్లీ నియోజకవర్గ బీజేపీ కన్వీనర్‌గా కన్నా రవిదేవరాజ్



కన్నా రవిదేవరాజ్

గుంటూరు, నవంబర్ 19 (ప్రభన్యూస్) : బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి జిల్లాలోని పత్తిపాడు బిజెపి అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్ గా కన్నా రవి దేవరాజును నియమించారు ఈ సందర్భంగా కన్నా రవి దేవరాజు మాట్లాడుతూ పత్తిపాడు అసెంబ్లీలో బిజెపి బలోపేతానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ప్రధాని నరేంద్రమోది అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ఇంటింటికి తిరిగి ప్రజలకు తెలియజేసి పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు అదే విధంగా ప్రత్తిపాడు అసెంబ్లీ నియోజక వర్గం కన్వీనర్ గా నియమించిన బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి, రాష్ట్ర సంఘటన ప్రధాన కార్యదర్శి మధుకర్ జి, జిల్లా అధ్యక్షులు వనమా నరేంద్రకుమార్‌లకు కృతజ్ఞతలు తెలుపుతు న్నానని తెలిపారు.

ఐకమత్యంతోనే సమస్యల పరిష్కారం

గుంటూరు అర్బన్, నవంబర్ 19 (ప్రభ న్యూస్) : ఐక్యమత్యంతోనే సమస్యల పరిష్కారం సాధ్యమని వెల్ఫేర్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్స్ నేతలు పేర్కొన్నారు.ఆదివారం రాష్ట్రంలోని గ్రామ సచివాలయంలలో విధులు నిర్వహిస్తున్న వెల్ఫేర్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్ ల ఆత్మీయ సమావేశం గుంటూరు బ్రాడిపేటలోని బండ్లమూడి హనుమాయమ్మ డిగ్రీ కాలేజీ ఆడిటోరియం లో నిర్వహించారు.ఈ సమావేశం లో ప్రస్తుత ప్రభుత్వం నవరత్నాలు ద్వారా అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేయడం లో కీలక పాత్ర వహిస్తున్న వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్ ల కు ఇప్పటి వరకు సరైన ప్రమోషన్ ఛానల్ ఏర్పాటు చేయకుపోవడం విచారకరమన్నారు. రానున్న కాలంలో వెల్ఫేర్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్ లు అందరు వారి వారి సమస్యలపై కలిసి ఉమ్మడి పోరాటం చేయాలనీ, ఏలాంటి సమస్య అయిన ఉమ్మడి గా కలిసి పరిష్కారం కొరకు కృషి చెయ్యాలని నిర్ణయం తీసుకున్నారు. సరియైన ప్రమోషన్ ఛానల్ కొరకు కృషి చెయ్యాలని, ఇతర అన్ని రకాల సమస్యలను ప్రభుత్వం దృష్టికి,ఉన్నత అధికారులు దృష్టికి తీసుకు వెళ్లి పరిష్కారం అయ్యేలా కృషి చేద్దామని సమావేశం ఏకగ్రీవంగా తీర్మానించారు. సమస్యల పరిష్కారం కొరకు యూనియన్ లకు అతీతంగా అందరం ఒకే తాటి పై ఉండి, ఒకే సంఘం గా ముందుకు వెళ్లాలని తీర్మానం చేసారు. సమావేశంలో యూనియన్ నాయకులు బి ఆర్ ఆర్ కిషోర్, అంకమ్మరావు, శ్రీపతి, సాయినాథరెడ్డి, మహమ్మద్ భాష, రవికుమార్, సత్యనారాయణ, ఓబుల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ సచివాలయ వెల్ఫేర్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్స్

భారత ఉక్కు మహిళ ఇందిరాగాంధీ

నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి యరమల రామచంద్రారెడ్డి

మాచర్ల నవంబర్19 (ప్రభ న్యూస్) : భారత మాజీ ప్రధాని ఉక్కు మహిళ ఇందిరాగాంధీయని మాచర్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ యరమల రామచంద్రారెడ్డి అన్నారు. ఆదివారం మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతిని పురస్క రించుకొని పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ ఇంచార్జ రామచంద్రారెడ్డి ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రామచంద్రారెడ్డి మాట్లాడుతూ దేశ ఉక్కు మహిళగా ఇందిరాగాంధీ ఖ్యాతి గడించిందన్నారు. బ్యాంకులను జాతీయకరణ చేసిన ఘనత ఆమెకే దక్కుతుందన్నారు. కానీ నేడు బిజెపి అందుకు విరుద్ధంగా బ్యాంకులను ప్రైవేటీకరణ చేస్తూ అసమర్ధ పాలన చేస్తుందని ఎద్దేవా చేశారు. నాడు జమీందారీ రద్దు, పాకిస్తాన్ నుండి బంగ్లాదేశ్ కు విముక్తి పోరాటంలో ఇందిరా గాంధీ పాత్ర ఎనలేనిదన్నారు. భారత మొట్టమొదటి మహిళా ప్రధానిగా ఆమె చరిత్ర పుటలలో నిలిచిందన్నారు. మహిళలు, యువత ఆమెను ఆదర్శంగా తీసుకొని పలు రంగాలలో రాణించాలని, దేశాభి వృద్ధిలో తోడ్పడాలని ఆయన ఆకాంక్షించారు. నివాళులర్పించిన వారిలో జీవి సత్యనారాయణ, చిమట వెంకటేశ్వర్లు, షేక్ బాబు, వంగపాటి నాగరాజు, రాగిడి ప్రతాప్ బాబు, షాకీర్ అలీ, కొమ్ము కోటేశ్వరరావు పలువురున్నారు.



ఇందిరాగాంధీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న రామచంద్రారెడ్డి, కాంగ్రెస్ నాయకులు

నెహ్రూ నికేతన్‌లో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

తెనాలి, నవంబర్ 19 ప్రభన్యూస్ : స్థానిక బోసురోడ్డులో గల నెహ్రూనికేతన్ పాఠశాలలో 1998లో 10వ తరగతి విధ్యనభ్యశించిన విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం వేడుకగా జరిగింది. ఆదివారం జరిగిన ఆ ఆ కార్యక్రమానికి 1998లో విద్యనభ్యశించిన విద్యార్థులు హాజర్యారు. ఆ నాటి విద్యార్థులు పాతిక సంవత్సరాల తరువాత కలుసుకుని వారు 10వ తరగతిలో చేసిన ఆటవిడుపు కార్యక్రమాలను, విద్యాభోధన విధనాలను నెమరువేసుకున్నారు. ఒకరికొకరు వారి వారి స్థితిగతులు, ఉద్యోగ, కుటుంబ పరిస్థితులను తెలుపుకుంటూ ఆత్మీతను పంచుకున్నారు.ఆ కార్యక్రమాన్ని చంద్రశేఖర్, నరేష్‌కృష్ణ డాక్టర్ సయ్యద్‌ఖాసీం,గిరీష్‌లు పర్యవేక్షించారు. ఆ వేడుకలో నెహ్రూనికేతన్ విద్యా సంస్థల వ్యవస్థాపకుడు దాసరి ప్రకాశరావు రంగలక్ష్మి దంపతులను నేడు పాఠశాల మేనేజింగ్ డైరెక్టర్ గా విధులు నిర్వహిస్తున్న దాసరి మురళీకాంత్‌ను పూర్వ విద్యార్థుల సంఘం సభ్యులు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో నాటి విద్యార్థులు నేటి పెద్దలు చిట్టెల శ్రీనివాస్,హేమాద్రి శ్రీనివాసపవన్ ,డాక్టర్ అయ్యగారి శేషకళ్యాణ భార్గవ్, కె హరితల సహచరులు ఉన్నారు.



సమ్మేళనంలో కుటుంబ సభ్యులతో సహా పాల్గొన్న పూర్వ విద్యార్థులు

23న రాజ్యాంగ ఆమోదిత దినోత్సవం

గుంటూరు అర్బన్,నవంబర్ 19 (ప్రభ న్యూస్) : డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగాన్ని భారత పార్లమెంటు,భారతదేశ జాతీయ నాయకులు ఆమోదించిన సందర్భంగా, రాజ్యాంగ ఆమోదిత దినోత్సవాన్ని ఈనెల 23వ తారీకు గురువారం ఏసీ కళాశాల ఎదురుగా ఉన్న అంబేద్కర్ భవన్లో నిర్వహిస్తున్నట్లు క్రైస్తవ హక్కుల పరిరక్షణ కమిటీ,ఆల్ ఇండియా ఎస్సీ, ఎస్టీ ఐక్యవేదిక కమిటీ, ఐడియా ఇద్వా సంఘాల నాయకులు ఆదివారం గుంటూరులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మీడియాతో మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి ప్రధాన వక్తలుగా శాసన మండలి సభ్యులను, జిల్లా అధికారులను,ప్రొఫెసర్లను పాల్గొని ప్రసంగిస్తారు అని తెలిపారు. ఈ సదస్సులో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు చెందిన సమస్యలపై పలు తీర్మానాలను రాష్ట్ర ప్రభుత్వాన్ని కేంద్ర ప్రభుత్వాలను కోరుతూ ప్రవేశపెట్టనున్నట్లు తెలిపారు. భారతదేశానికి స్వాతంత్రం వచ్చిన తరువాత మొదటిసారిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కుల గణన నవంబర్ 26 నుంచి ప్రారంభం కాబోతున్న సందర్భంగా, కుల గణన తదనంతరం, కుల దామాషా ప్రాతికపదికిన రాజ్యాంగ ఫలాలను సాధించేందుకు జరగవలసిన కృషిని గురించి కూడా చర్చించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమానికి ప్రముఖ సామాజికవేత్త,దళిత ఉద్యమ నాయకులు డాక్టర్ గోళ్ళమూడి రాజా సుందర బాబు అధ్యక్షత వహిస్తారని అన్నారు.ఈ కార్యక్రమానికి ఎస్సీ ఎస్టీ బీసీ ముస్లిం మైనార్టీ క్రైస్తవ మైనారిటీ ప్రజా సంఘాల ఉద్యోగ సంఘాల నాయకులు అందరూ కూడా కదలి రావాలని విజ్ఞప్తి చేశారు. విలేకరుల సమావేశంలో మధు ప్రేమ జ్యోతి బాబు, పందుల దీనమడిరాజు,డొక్కా జార్జ్, తిప్పాబత్తుని గోవిందు, అంబేద్కర్ యూత్ అసోసియేషన్ నాయకులు మోపర్తి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ప్రేమజ్యోతిబాబు తదితరులు

ఘనంగా ఇందిరాగాంధీ జయంతి

దాచేపల్లి, నవంబరు 19(ప్రభన్యూస్) : భారత మాజీ ప్రధానమంత్రి ఇందిరాగాంధీ జయంతి ఆదివారం దాచేపల్లి నగర పంచాయతీ నారాయణపురం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మైనారిటీ విభాగం రాష్ట్ర కార్యదర్శి షేక్ కరాలపాటీ జానీ ఇందిరాగాంధీ అనాడు ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ, అభివృద్ధి పథకాలను గురించి గుర్తు చేసుకున్నారు. ఇందిరాగాంధీ భారత దేశ ప్రధాన మంత్రిగా ఎస్సీ ఎస్టీ బీసీల మైనార్టీల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ఎస్సీ ఎస్టీలు ఆర్థికంగా బలోపేతం అయ్యేందుకు ఎంతగానో కృషి చేశారన్నారు .ఎస్సీ ఎస్టీలకు ఇందిరమ్మ గృహ గృహాలు నిర్మించి ఇందిరమ్మ కాలనీలు ఏర్పాటు చేశారన్నారు. ఈరోజు ఆమె జయంతి ని జాతీయ సమైక్య దినోత్సవం గా జరుపుకుంటున్నామన్నారు. ఇందిరాగాంధీ 1966 నుండి 1997 వరకు ఆ తర్వాత 1980 నుండి 1984 వరకు ఈ దేశానికి ప్రధానిగా సేవలందించడం జరిగిందన్నారు. ఆమె ప్రకటించిన 20 సూత్రాల ఆర్థిక కార్యక్రమం గొప్ప సంచలనం సృష్టించిందని జానీ గుర్తు చేశారు.బ్యాంకుల జాతీయ కరణ, రాజభరణాల రద్దు వంటి నిర్ణయాలు తీసుకుంటున్నారు. బంగ్లాదేశ్ విముక్తి సమరంలో అత్యంత సాహసోపేత నాయకురాలిగా ప్రతిపక్ష పార్టీల ప్రతిపక్ష నాయకుల ప్రశంసలు సైతం పొందినటువంటి గొప్ప నాయకురాలు ఇందిరాగాంధీ అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పిన్నెల్లి భాష, నారాయణ, రమేష్, తిరుపతయ్య లు పాల్గొన్నారు.


ఇందిరాగాంధీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న జానీ, నాయకులు

'దిశ' చట్టంపై అవగాహన

పిడుగురాళ్ల, నవంబర్ 19(ప్రభ న్యూస్) : పట్టణంలో జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను పట్టణ గ్రంథాలయ శాఖ ఆధ్వర్యంలో సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహంలో నిర్వహించారు. ఈ సందర్భంగా దిశా చట్టం, మహిళా సాధికారతపై అవగాహనా కార్యక్రమం సాం ఘిక సంక్షేమ శాఖ బాలికల వసతి గృహం లో నిర్వహించారు. ముఖ్య అతిథి గా లాయర్ మద్దాలి పద్మావతీ హాజరై దిశా చట్టం లోని ముఖ్యమైన విషయాలు మహి ళా సాధికారత గురించి విద్యార్థిని లకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వసతి గృహ అధికారి పి .మాధవీలత గ్రంథాలయ అధికారి కె. రాజశేఖర్ విద్యార్థునులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న లాయర్ పద్మావతి

కార్తీక మాస ప్రత్యేక పూజల్లో మాజీ మంత్రి ప్రత్తిపాటి

చిలకలూరిపేట టౌన్ నవంబర్ 19 ప్రభ న్యూస్ : పట్టణంలోని, పోలిరెడ్డి పాలెం నందు శ్రీ సిద్ధి బుద్ధి సమేత విఘ్నేశ్వర స్వామి దేవస్థానం నందు కార్తిక మాసాన్ని పురస్కరించుకొని ఈరోజు కార్తీక వనభోజనాలకు దేవస్థానం కమిటీ ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు ,జనసేన నాయకులు తోటరాజా రమేష్ ని ప్రత్యేక పూజ కార్యక్రమానికి ఆహ్వానించడం జరిగింది. పట్టణ క్లస్టర్ ఇంచార్జ్ జంగా వినాయక రావు , 38వ వార్డు కౌన్సిలర్ జంగా సుజాత , ఆరికట్ల భూలక్ష్మి , 38వ వార్డు ప్రధాన కార్యదర్శి ఏక్ నాగుల్ మీరా వలి ,దాసరి మాధవి పలువురు తెలుగుదేశం జనసేన పార్టీ నాయకులు పాల్గొన్నారు.


పూజల్లో పాల్గొన్న ప్రత్తిపాటి, పార్టీ నాయకులు

ఆంధ్రప్రదేశ్‌లో రహదారుల తీరుపై నిరసన

ప్రత్తిపాడు నవంబర్ 19 (ప్రభ న్యూస్): తెలుగుదేశం పార్టీ మరియు జనసేన పార్టీ ఉమ్మడి కార్యాచరణలో భాగంగా జరపతలపెట్టిన గుంతల ఆంధ్రప్రదేశ్ కు దారేది అనే కార్యక్రమంను నియోజకవర్గంలోని ప్రత్తిపాడు నుండి కొండ్రు పాడు మీదగా నేషనల్ హైవేకి వెళ్లే దారిని పరిశీలించడం జరిగింది.ఇలాంటి గుంతలు పడిన రోడ్లపై ప్రయాణిస్తూ ప్రజల పడుతున్న ఇబ్బందులను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడానికి చేపట్టిన కార్యక్రమంలో టిడిపి ప్రత్తిపాడు నియోజకవర్గ ఇన్చార్జి బూర్ల రామాంజనేయులు, జనసేన పార్టీ ప్రత్తిపాడు నియోజకవర్గ కోఆర్డినేటర్ కొర్రపాటి నాగేశ్వర రావు, రాష్ట్ర రైతు విభాగం మీడియా కోఆర్డినేటర్ గింజపల్లి వెంకటేశ్వరరావు, టిడిపి నాయకులు,కార్యకర్తలు,జనసేన నాయకులు, జన సైనికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.


కార్యక్రమంలో పాల్గొన్న రామాంజనేయులు

మండల పరిషత్ అధ్యక్షుడు చెన్నకేశవులకు సన్మానం


చెన్నకేశవులును సన్మానిస్తున్న రజక సంఘీయులు తదితరులు

తెనాలి,నవంబర్ 19 ప్రభన్యూస్: మండలపరిషత్ తెనాలి అధ్యక్షుడుగా సోమసుందరపాలెంకు చెందిన ధర్మరాజుల చెన్నకేశవులు ఇటీవల బాధ్యతులు స్వీకరించారు. చెన్నకేశవులు రజక నేత కావటంతో ఆదివారం చెన్నకేశవులును పట్టణంలోని రజక వాలంటరీ సర్వీస్ సొసైటి ప్రతినిధులు సత్కరించారు. పట్టణంలోని రజక చెరువు వద్దగల సొసైటి కార్యాలయంలో జరిగిన అభినందన సత్కార కార్యక్రమానికి సొసైటి అధ్యక్షుడు పోతార్లంక ప్రసాద్ అధ్యక్షత వహించా రు అతిధులుగా కౌన్సిలర్లు పెదలంక లక్ష్మిలావణ్య,వీర్లపాటి విజ యలక్ష్మి పాల్గొన్నా రు. ప్రసాద్ ప్రసంగిస్తూ చెన్నకేశవులు రజక వాలంటీర సర్వీ స్ సొసైటి గౌరవ సలహాదారుగా సేవా కార్యక్రమాలకు ఉత్తమ సేవలందించారని ఆర్థికంగా సైతం ఎంతో తొడ్పాటు నందించారని కొనియాడారు. ఆయన యంపిటిసి సభ్యుడుగా గెలుపొంది నేడు యంపిపిగా బాధ్యతలు చేపట్టం రజక సంఘీయు లందరికీ సంతోషంగా ఉందని తెలిపారు. భవిష్యత్ లో ఆయన ఉన్నత పదవులు పొందాలని కోరుతు న్న ట్లు చెప్పారు. అనంతరం చెన్నకేశ వులు ను పలువురు ప్ర జా ప్రతి నిధులు ,రజక సంఘ నేతలు, సత్కరించారు.

ఉచిత వైద్యశిబిరానికి 421మంది హాజరు

గురజాల, నవంబర్ 19(ప్రభ న్యూస్) గురజాల పట్టణంలో స్థానిక చల్లగుండ్ల గాడేన్స్ లో డాక్టర్ చల్లగుండ్ల శ్రీనివాస్ అధ్వర్యంలో శంకరకంటి వైద్యుల సహకారం తో గుంటూరు జిల్లా అందత్వ నివారణ సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో గురజాల పట్టణంలోని చల్లగుండ్ల గార్డెన్స్ నందు ఉచిత కంటి ద్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ వైద్య శిబిరమును గురజాలకు చెందిన ప్రముఖ వైద్యులు డాక్టర్ జి మధుకర్ రెడ్డి ప్రారంభించారు. ఈ శిబిరం నందు కంటి సమస్యలతో బాధపడుతున్న 421మంది రోగులకు కంటి పరీక్షల తో పాటుగా బిపి షుగర్ పరీక్షలు నిర్వహించి వీరిలో 220 మంది రోగులను కంటి శుక్లముల శ,,,, చికిత్సల నిమిత్తం పెదకాకాని శంకర కంటి ఆసుపత్రి కి రిఫర్ చేయడం జరిగిందిఈ శిబిరం నందు శంకర కంటి ఆసుపత్రి చెందిన కంటి వైద్య నిపుణులు వైద్యులు డాక్టర్ సోనాలి బెహరా, డాక్టర్ దీక్ష గుప్తా గార్లతో పాటుగా చల్ల గుండ్ల చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు డాక్టర్ చల్లగుండ్ల శ్రీనివాస్ బండారు చిరంజీవి గారు, చల్లగుండ్ల నాగేశ్వరరావు అక్కినపల్లి సైదులు , గూడూరి జానకిరామ్, తన్నేటి బుజ్జిబాబు , సూది రెడ్డి చిన్న లక్ష్మయ్య, చల్లగుండ్ల రామకృష్ణ, చల్లా శ్రీకాంత్ పాల్గొన్నారు వీరితో పాటుగా శంకర కంటి ఆసుపత్రి క్యాంప్ ఇంచార్జ్ సైదులు, పారామెడికల్ స్టాఫ్ వాగ్దేవి కళాశాలకు చెందిన విద్యార్థులు మరియు గురజాల పరిసర ప్రాంత గ్రామాలకు చెందిన యువత పాల్గొని తమ వంతుగా స్వచ్ఛందంగా సేవలందించారు ప్రజలందరూ పాల్గొని ఈ చక్కటి అవకాశాన్ని సద్వినియోగపరుచుకున్నారు


వైద్యశిబిరాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

వైభవంగా అయ్యప్ప పడిపూజ


పడిపూజలో పాల్గొన్న భక్తులు

తెనాలి,నవంబర్ 19 ప్రభన్యూస్: స్థానిక సుల్తానాబాద్‌లోని సచివాలయం పక్కన చెరుకూరి రమేష్‌బాబుగురుస్వామి సారద్యంలో 21వ అయ్యప్పస్వామి పడిపూజా మహోత్సవాన్ని వైభవంగా నిర్వమించారు.ఆదివారం జరిగిన ఆ పూజా కార్యక్రమాలను గురుస్వామి హరిబాబు అయ్యప్ప స్వామి పడిపూజాక్రతువును సాంప్రదాయ బద్ధంగా నిర్వహించారు. పడిపూజతో ఆ ప్రాంత అయ్యప్ప నామస్మరణ ,కీర్తనలతో మార్మోగింది. పూజా కార్యక్రమాలకు హాజరైన అయ్యప్ప,శివ,భవాని స్వాములు భక్తి పారవశ్యంతో ఓలలాడారు.పూజా కార్యక్రమాల నిర్వాహకులు రమేష్‌బాబు,రామకృష్ణ స్వాములు అయ్యప్పలకు నూతన వస్త్రాల పంపిణీ చేశారు. భక్తులకు తీర్థప్రసాద వితరణ చేశారు.అత్యంత భక్తి శ్రద్ధలతో జరిగిన ఆ కార్యక్రమంలో చెరుకూరి విశ్వేరస్వామి, అన్నవరపు ప్రసాదరావుస్వామి,గడ్డం వెంకట రమణమూర్తి స్వామి,మణికుమార్ స్వామి, దొండపాటి కోటేశ్వరరావుస్వామి,మరికొందరు అయ్యప్ప మాలధారకులు ఉన్నారు.

రోడ్డుపై హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయండి

పెదకూరపాడు నవంబర్ 19 (ప్రభ న్యూస్) : మండల కేంద్రంలోని పేరమ్మ వాగు సమీపంలో కాలచక్ర ప్రధాన రహదారిపై వాటర్ పైప్ లైన్లు కోసం పెద్ద పెద్ద గోతులు తీశారని స్థానిక ప్రజలు తెలిపారు. రోడ్డుపై ప్రమాదపు హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని ప్రజల కోరారు. వాహనాల రద్దీ అధికంగా ఉన్న సందర్భంగా ప్రమాదవశాత్తు గోతిలో పడే అవకాశం ఉందని ప్రజలు తెలిపారు. ఆర్డబ్ల్యూఎస్ శాఖ ఆధ్వర్యంలో తీసిన గోతులను త్వరగా పూర్తి చేయాలని కోరారు.హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు.


రోడ్డు పక్కన తీసిన గుంతలు

ఏటీఎం..!

వినుకొండ, నవంబర్ 19(ప్రభ న్యూస్): వినుకొండ పట్టణంలో ఏడు బార్ అండ్ రెస్టారెంట్లు ఉన్నాయి. ప్రభుత్వ నిబంధనలు వేరకు ఉదయం 11 గంటలకు షాపులు తెరవాలి. రాత్రి 11 గంటల వరకు మద్యం విక్రయాలు చేసి మరో గంట అదనంగా ఫుడ్ అందించేందుకు వెసులుబాటు ఉంటుంది. అయితే ఇక్కడ అటువంటి నిబంధనలు మచ్చుకైన కనిపించడం లేదు. గత రెండు నెలల క్రితం బార్ లైసెన్సులు రెన్యువల్స్ చేసే సమయంలో మాత్రం బార్ యజమానులకు, ఎక్సైజ్ ఉన్నతాధికారులకు మధ్య ఒప్పందాలు కుదరకపోవడం వల్ల సుమారు నెలరోజుల పాటు మాత్రం సమయపాలన పాటించి షాపులు తీయడం, మూయడం జరిగిందని అంటున్నారు. మళ్లీ ఇప్పుడు గతంలో మాదిరిగానే తెల్లవారుజామునే బార్లు తీయడం, అర్ధరాత్రి దాటాక మూయడం కనిపిస్తుంది. ప్రభుత్వ వైన్ షాపుల కంటే ముందుగానే బార్లు తీస్తుండడంతో ఉదయాన్నే కూలీ పనులకు వెళ్లే కొందరు కార్మికులు మద్యం సేవించి పనులకు వెళ్తుంటారు. అలాగే మద్యానికి అలవాటు పడ్డ మందుబాబులు బార్ల వద్ద బారులు తీరి ఉంటారు. ఇలా ఉదయం 4 గంటల నుంచి 11 గంటల లోపు ఒక్కొక్క షాపు వ్యాపారం రోజుకు రూ. 35వేల నుంచి రూ.50 వేల వరకు ఉంటుందంటే నెలకు రూ. 10 లక్షల నుంచి 15 లక్షల రూపాయల వరకు అక్రమంగా సంపాదిస్తున్నట్లు అంచనా. ఇదిలా ఉండగా ప్రతి క్వార్టర్ బాటిల్ పై ప్రభుత్వానికి చెల్లించాల్సిన టాక్స్ కాకుండా అదనంగా 70 రూపాయలకు పైగా మద్యం ప్రియుల నుంచి వసూలు చేస్తున్నారని అంటున్నారు. అలాగే ప్రభుత్వ వైన్ షాపుల నుంచి బ్రాండెడ్ మద్యం బార్ అండ్ రెస్టారెంట్లకు దొడ్డి దారిన తరలిస్తున్నారనే విమర్శలు బలంగా ఉన్నాయి. ప్రభుత్వ మద్యం షాపల్లో బ్రాండెడ్ కంపెనీల మందు లేకపోవడంతో అధిక శాతం మంది బార్ అండ్ రెస్టారెంట్లకు వెళ్లి ఎం ఆర్ పి కంటే అధిక రేట్లు చెల్లించి మద్యం సేవిస్తున్నారు. ప్రభుత్వ వైన్ షాపుల కంటే ముందుగానే బార్ అండ్ రెస్టారెంట్లు తీస్తుండడంతో ప్రభుత్వానికి రావలసిన కోట్ల రూపాయల ఆదాయానికి అధికారులు గండివేస్తున్నారు.

ప్రతిరోజు ఉదయం 11 గంటలకు బార్లు తీయాలన్న నిబంధనలు ఉన్నా పాటించకపోవడంలోని ఆంతర్యం ఏమిటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. తెల్లవారుజామున, అర్ధరాత్రి దాటాక మద్యం సేవించిన కొందరు వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. గతంలో స్థానిక పోలీసులు సమయపాలన పాటించని బార్ అండ్ రెస్టారెంట్లపై జులుం ప్రదర్శించి షాపులను ముగించేవారు. ప్రస్తుతం పోలీసులు కూడా ప్రేక్షక పాత్ర వహిస్తున్నారు. దీంతో బార్ అండ్ రెస్టారెంట్ యజమానులకు అడ్డు అదుపు లేకుండా పోయింది. ఎక్సైజ్ అధికారులు మత్తు నుంచి ఇప్పటికైనా బయటకు వచ్చి ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా బార్ అండ్ రెస్టారెంట్లు నిర్వహించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

దొంగలండోయ్..

తెనాలి,నవంబర్ 13 ప్రభన్యూస్: పట్టణంలోని మార్కెట్ ఏరియా గాడిబావి సెంటర్‌కు సమీపానగల 5 దుకాణాల్లో ఈనెల 13వ తేదీన దొంగలు చోరీకి ప్రయత్నించి విఫలం చెందారు.ఒకే సారి ఐదుషాపుల్లో చోరీకి యత్నం జరగటంతో పట్టణంలోని వ్యాపారులు అందోళనలో ఉన్నారు. రెండు షాపుల్లోకి దొంగలుప్రవేశించి ప్రయత్నించినా ఫలితం లేకుండా పోయిది. మరో మూడుషాపుల్లోకి దొంగలు ప్రవేశించే ప్రయత్నాలు ఫలించలేదు. పద్మనాభుని లక్ష్మినారాయణ ఉల్లిపాయల దుకాణంలో సుమారుగా రూ .15 వేలు చోరి జరిగినట్లు షాపు సురేష్ నిర్వాహకుడు తెలిపారు. దొంగలు కొల్లగొట్టేందుకు ప్రయత్నించిన దుకాణలు పట్టణ రెండవ పోలీసు స్టేషన్ పరిధిలో రెండు,పట్టణ 1వ పోలీసు స్టేషన్ పరిదిలో మూడుషాపులుఉండటం గమనార్హం.

ఆటోనగర్‌లోగల దుకాణంలో : 15వ తేదీరాత్రి ఆటొనగర్‌లో షేక్ ఖాసీమ్‌కు చెందిన ఇంజన్‌ఆయిల్ అమ్మకాల దుకాణంలోకి తాళాలు ధ్వంసం చేసి దొంగలు చొరబడి సుమారుగా 1.20లక్షలు దోచుకున్నారు.ఆ ఘటనస్థలిని 16 న ఉదయం ఖాసీమ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు రూరల్ ఎస్సై వెంకటేశ్వర్లు పరిశీలించారు.అయినా పోలీసులకు ఇప్పటివరకు ఏ విధమైన ఆధారాలు లభించలేదు.

చోరీజరిగిన షాపులను పరిశీలించిన ఎమ్మెల్యే శివకుమార్: పట్టణంలో ఈనెల 13వ తేదీ ఆదివారంరాత్రి చోరీ జరిగిన షాపులను 12వ తేదీ ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ పరిశీలించారు. వ్యాపారులు ఎమ్మెల్యేకు పలువిషయాలు తెలియజేశారు.ఎమ్మెల్యే వెంట పట్టణ 1వ క్లస్టర్ వైసీపీ అధ్యక్షుడు మద్దాళి శేషాచలం,పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు భాస్కరుని శ్రీనివాసరావు,వ్యాపార సంఘాల ప్రతినిధులు వైసీపీ నాయకులు ఉన్నారు. షాపులను పరిశీలించిన ఎమ్మెల్యే మాట్లాడుతూ దొంగతనాలకు ఆస్కారం లేకుండా చర్యలు చేపడగామని, చోరీకి పాల్పడిన వ్యక్తి,వ్యక్తులను గుర్తించే ప్రక్రియను వేగవంతం చేయిస్తానని తెలిపారు.

పోలీసుల నిఘా వైఫల్యమేనా ?: ఆదివారం రాత్రి పట్టణంలో జరిగిన చోరీపై పోలీసుల వైఫల్యమేననే ఆరోపణలు సర్వత్రా వెల్లడౌతున్నాయి. పోలీసులు రాత్రి గస్తీ నిర్వహించటంలేదనే వాదనలు ఉన్నాయి.అర్ధరాత్రి 1గంటకే సిసి కెమెరా పుటేజిల్లో దొంగ షాపులోకి ప్రవేశించిన దృశ్యాలు ఉన్నాయని అంటే పోలీసులు రావటంలేదని నిర్ధారించుకున్న తరువాతనే ఈ ఘాతుకానికి పాల్పడ్డారని వ్యాపార వర్గాలు తెలిపారు.

సిసి కెమెరాలు ఏర్పాటుచేయాలంటూ వ్యాపారులపై వత్తిడి : దొంగతనాలు జరిగన తరువాత జరిగిన ఘటనను,చోరీ వివరాలు తెలుసుకుని ఫిర్యాదు అందుకున్న పోలీసులు ఆ ప్రాంత వాసులపై సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలని వత్తిడి తెస్తున్నారు. ఆటోనగర్‌లో చోరీ జరిగిన తరువాత రూరల్ ఎస్సై వెంకటేశ్వర్లు ఆ ప్రాంత వ్యాపారులు, దుకాణ మజమానులు,ఆటోనగర్ అసోసియేషన్ ప్రతినిధులతో మాట్లాడి అన్ని ఆటోనగర్‌లోని అన్ని రోడ్లలో సిసి కెమెరాలు ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని అందుకు వ్యాపారులు పరస్పరం ఆర్థికంగా తొడ్పాటు నందించుకోవాలని సూచించారు.

పోలీసుల కొరతే కొంప ముంచుతుందా ! : నియోజకవర్గ వ్యాప్తంగా 6పోలీసు స్టేషన్లు ఉన్నాయి.అందులోకొల్లిపర,రూరల్ పోలీసు స్టేషన్లును మినహాయిస్తే పట్టణ వ్యాప్తంగా ట్రాఫిక్ పోలీసు స్టేషన్‌తో కలుపుకుని నాలుగుపోలీసు స్టేషన్లు ఉన్నాయి.ఏ స్టేషన్‌లోనూ సరిపడా పోలీసులు లేరు. ఉన్న సిబ్బందికి ఇతర పట్టణాలు ప్రాంతాల్లో ప్రత్యేక బందోబస్తు విధులు కొందరికి ఉంటే కొద్దిమంది మాత్రమే స్టేషన్లలో విధులు నిర్వహిస్తున్నారు. ఒకే వ్యక్తి రెండు మూడు డ్యూటీలు సైతం చేయాల్సివస్తుంది.పగలు విధులు న్విహించిన పోలీసులే రాత్రి గస్తీ బీట్లు సైతం నిర్వహించాల్సి రావటంతో పోలీసులు తీవ్రవేదనతో విధులు నిర్వహిస్తున్నారు. పోలీసు డ్యూటీ అంటేనే ఏక్కువ సమయం నిలబడి చేయాల్సి ఉంటుంది దీకితోడు పగలు రాత్రి తేడాలేకుండా డ్యూటీలు నిర్వహించటమంటే ఎంతో కష్టమని వాపోతున్నారు.బదిలీపై వెళ్ళిన సిబ్బంది స్ధానంలో అంతకు సరిపాడా సిబ్బంది రాకపోవటం గమనార్హం. ఉన్నతాదికారులు సిబ్బందిని పెంచితేనే మంచిదని లేకుంటే రానున్న వేసవిలో మరిన్ని దొంగతనాలు జరిగే అవకాశాలు ఉన్నాయని పట్టణ వాసుల మనోగతం.

డిఎస్పీ బి జనార్ధనరావు వివరణ : దొంగతనాలు జరిగిన తీరును సిబ్బంది ఇప్పటికే పరిశీలించారని,ఒక్క వ్యక్తే చోరీకి పాల్పడినట్లు అనుమానిస్తున్నామని,సిసి కెమెరా పుటేజ్‌ల ఆధారంగా కీలక పరిశోధన జరుగుతుందని, త్వరలో దొంగను పట్టుకుంటామని, పోయిన సొమ్ములను రికవరీ చేస్తామన్నారు. సిబ్బంది కొరత విషయాన్ని ప్రశ్నించగా కొరత ఉన్నమాట వాస్తవమేనని తెలిపారు.

ఈ పాపం ఎవరిది..?



వినుకొండ, నవంబర్ 19(ప్రభ న్యూస్): ఇంటి పక్కనే ఉన్న మెయిన్ లైన్ కరెంటు తీగలు డాబా పైన ఆడుకుంటున్న ముగ్గురు చిన్నారులకు తగిలి షాప్ కొట్టడంతో ఆ చిన్నారుల లేత శరీరం కాలిపోయి గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. పట్టణంలోని రెడ్డి నగర్ ఆదిత్య స్కూల్ దగ్గర నివాసం ఉంటున్న ఓ సాధారణ మధ్యతరగతి కుటుంబం వారిది. ఒకే కుటుంబంలోని 8,6,4 సంవత్సరాల వయసు గలిగిన ముగ్గురు అక్కచెల్లెళ్లకు కరెంటు తీగలు తగలడం వారి శరీరం కాలిపోయింది. ఆ సమయంలో పెద్దగా వచ్చిన శబ్దానికి పిల్లలు షాక్ కు గురయ్యారు. ఈ ప్రమాదానికి కారణమైన విద్యుత్ అధికారులు, ఇంటి నిర్మాణానికి అనుమతి ఇచ్చిన పంచాయతీ అధికారులు, కరెంటు తీగలు ఆనుకొని ఇల్లు నిర్మించిన బిల్డర్లు తేలు కుట్టిన దొంగల్లా ఉన్నారు. అయితే ఆ పసిపిల్లల ఇంటి పక్కన ఉన్నవాళ్లు మానవతా దృక్పథంతో తోచిన సాయం చేసేందుకు ముందుకు వస్తున్నారు. పిల్లల ఫోటోలను ఫేస్ బుక్ చేసిన పోస్ట్ వైరల్ గా మారింది. అనేకమంది మనసు చెల్లించి పోయింది. విద్యుత్ ఘాతానికి గురైన పిల్లల పేర్లు రిషిత, పావన, శ్రీ హర్షితలు. పిల్లల తండ్రి యల్లనూరి నాగరాజు ఫోటోగ్రాఫర్ గా పనిచేస్తున్నారు. నూజెండ్ల మండలం కంభంపాడు వీరి స్వగ్రామం. వృత్తిరీత్యా వినుకొండ పట్టణానికి వచ్చి అద్దె ఇంట్లో నివాసం ఉంటున్నాడు. స్కూల్ నుంచి వచ్చిన పిల్లలు డాబా పైకి ఎక్కి ఆడుకుంటుండగా, పిల్లల చేతిలో ఉన్న కర్ర ఇంటి ముందు నుంచి వెళ్తున్న 33 కెవి హై టెన్షన్ లైన్ కు తగలడంతో ఈ ప్రమాదం జరిగింది. కరెంట్ షాక్ తో నాగరాజుకు చెందిన ముగ్గురు ఆడపిల్లల శరీరాలు కాలిపోయి పుట్టెడు దుఃఖంలో ఉండడం అక్కడివారిని కలచివేసింది.

రూ. 40వేల విలువైన తెలంగాణ మద్యం స్వాధీనం

పిడుగురాళ్ళ నవంబర్ 19 (ప్రభన్యూస్) : పల్నాడు జిల్లా పిడుగురాళ్ళ పట్టణం లో పోలీసులు చాకచక్యంగా భారీగా తెలంగాణ మద్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. వివరాల్లోకి వెళితే పట్టణంలోని సాయి ఉమామహేశ్వర ట్రేడర్స్ గోడౌన్ నిల్వ ఉంచిన తెలంగాణ మద్యాన్ని విశ్వసనీయ సమాచారం మేరకు గోడౌన్ ను తనిఖీలు చేయగా సుమారు 40 వేల రూపాయల విలువైన 55 మద్యం సీసాలు అందులో ఐదు రాయల్ స్టాగ్ 50 మన్షన్ హౌస్ లభించినట్లు పట్టణ యస్.హెచ్.ఒ వీరాంజనేయులు తెలిపారు. తెలంగాణ మద్యాన్ని నిలువ ఉంచిన ప్రశాంత్ నారాయణను అదుపులోకి తీసుకొని విచారిస్తున్న పోలీసులు.

ఇసుక ట్రాక్టర్ స్వాధీనం

తాడేపల్లి,నవంబర్19(ప్రభ న్యూస్) : గుండిమెడ ఇసుక క్వారీ నుండి అక్రమంగా ఇసుక ను తరలిస్తున్న రెండు ఇసుక ట్రాక్టర్లను తాడేపల్లి పోలీసులు ఆదివారం పట్టుకున్నారు.వేబిల్లులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తున్న రెండు టాక్టర్లను పట్టుకొని పోలీస్లు సిజ్ చేశారు.ఇటీవల కాలంలో గుండి మెడ ఇసుక క్వారీ నుండి భారీగా స్థాయిలో అక్రమంగా ఇసుకను తరలిస్తున్నట్లు సమాచారం.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం



ఆత్మీయ కలయికలో వీఎస్ఆర్ అండ్ ఎన్‌విఆర్ కళాశాల పూర్వ విద్యార్థులు

తెనాలి,నవంబర్19 ప్రభన్యూస్: స్ధానిక విఎస్ఆర్ అండ్ ఎన్వీఆర్ కళాశాలలో 1979-1982వ సంవత్సరాలకు బీఎస్సీ చదివిన పూర్వ విద్యారుద్దలు కళాశాలలో ఆత్మీయ సమావేశం నిర్వహించారు.ఆదివారం నిర్వహించిన ఆ సమావేశంలో కళాశాల కరస్పాండెంటు నన్నపనేని సుధాకర్ ముఖ్యఅతిదిగా హాజర్యారు. సమ్మేళనంలో ఆ పూర్వ విద్యారుద్దలు ఆనందంతో గడిపి ఆత్మీతను పంచుకున్నారు.ఆ కాలంలో చదివి ఉన్నతులుగా ఉన్న వారు వారి స్దితిగతులను తెలియజేశారు.ఆ కాలంలో విద్యనభ్యశించిన వారిలో జస్టిస్ రాధారాణి తెలంగాణ హైకోర్టు జడ్జిగా,మరో వ్యక్తి హైదరాబద్‌లోని ఓ బయోటెక్ కంపెనీ అధినేతగా,మరో వ్యక్తిఅన్నపరెడ్డి కోటిరెడ్డి కృష్ణా జిల్లా లయన్స్ గవర్నర్‌గా విధులు నిర్వహించటం అందరూ సంతోషించే విషయంగా చెప్పవచ్చు. ఆ కార్యక్రమంలో వారికి విద్యాబుద్దులు నేర్పిన గురువులను ఘనంగాసత్కరించారు.

9న బైబిల్ క్విజ్ పోటీలు



మాట్లాడుతున్న కన్వీనర్ బ్రహ్మానాయుడు

మాచర్ల,నవంబర్19(ప్రభన్యూస్): రామన్న క్రిస్మస్ పండుగను పరిష్కరించుకొని డిసెంబర్ 9 న మాచర్లలో బైబిల్ క్విజ్ పోటీలు నిర్వహించ నున్నట్లు కన్వీనర్ బ్రహ్మానాయుడు తెలిపారు. ఆదివారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. టీం కి ముగ్గురు చొప్పున పాల్గొని రూ.60 రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించాలన్నారు. విజేతలకు మొదటి బహుమతి రూ.15వేలు, ద్వితీయ బహుమతి రూ. 10వేలు, తృతీయ బహుమతి రూ.5వేలు నగదును అందించనున్నామన్నారు. వివ రాలకు 9848343195, 9866372314 నెంబర్లను సంప్రదించాలన్నారు.

మహిళా దినోత్సవం



రాజుపాలెం నవంబర్ 19(ప్రభ న్యూస్) : పల్నాడు జిల్లా సత్తెనపల్లి నియోజకవర్గం రాజుపాలెం మండలం లోని రాజుపాలెం గ్రంథాలయ శాఖలో జాతీయ గ్రంథాలయ వారోత్సవ ములలో భాగముగా ఆదివారం రాజుపాలెం శాఖ గ్రంథాలయం లో మహిళా దినోత్సవం నిర్వహిం చబడినది. ఝాన్సీలక్ష్మీ బాయి, దుర్గా బాయి దేశముఖ్, ఇందిరాగాంధీ చిత్ర పటాలకు పూల మాలలతో అలం కరించి వారి గొప్పతనలా గురించి విద్యార్థునులకు వివరించారు ఈ సందర్భముగా రాజుపాలెం మహిళా పోలీస్ సి. హెచ్. శివజ్యోతి బాలికలకు దిశ చట్టము దిశ యాప్ ల గురించి వివరించారు. విద్యార్థినులు, ఉపాధ్యాయులు, గ్రంధాలయాధికారి కె. ఎస్. ఎస్. ప్రసాద్ పాల్గొన్నారు.

'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి : విజయసారధి

గుంటూరు రూరల్, నవంబర్ 19 (ప్రభా న్యూస్): గుంటూరు అర్బన్ క్లస్టర్ ప్రెసిడెంట్ ఏటుకూరు విజయ సారధి మీడియా మిత్రులు సమావేశం ఏర్పాటు చేశారు. ఏపీ నీడ్స్ జగన్ ఏపీ కీ జగనన్నే ఎందుకు కావాలంటే అనే ప్రభుత్వ మరియు పార్టీ ప్రచార కార్యక్రమం 24-11-2023 నుండి 14-12-2023 వరకు గుంటూరు అర్బన్ మండలం క్లస్టర్ 1 లో గ్రామాల వారిగా ప్రోగ్రాం షెడ్యూల్ విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో 16,26,27, డివిజన్ లలో ఉన్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు సచివాలయం కన్వీనర్ లు వాలంటీర్స్ గృహ సారథులు ప్రతి ఒక్కరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మనవి చేస్తున్నాను.

నాలుగో వార్డులో 'భవిష్యత్తుకు గ్యారంటీ'



భవిష్యత్తుకు గ్యారంటీ గురించి వివరిస్తున్న జనసేన నాయకులు

పిడుగురాళ్ల నవంబర్ 19 (ప్రభ న్యూస్) : పిడుగురాళ్ల పట్టణంలోని 4వ వార్డులో జనసేన,తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు . ఈ సందర్భంగా బాండ్లను నమోదు చేసి పంపిణీ చేయడం జరిగింది, జనసేన, టీడీపీ సంకీర్ణ ప్రభుత్వం ఏర్పడితే కలిగే ప్రయోజనాలను వివరించి, వైసీపీ ప్రభుత్వం ప్రజలకు చేస్తున్న మోసాన్ని వివరించారు. జనసేన పార్టీ జిల్లా జాయింట్ సెక్రటరీ దూదేకుల ఖాసీం సైదా, జిల్లా ప్రోగ్రామ్ కమిటీ సభ్యులు దూదేకుల సలీం, బంకా, సామెలు,కమల్,టీడీపీ 4వ వార్డు బూత్ కన్వీనర్ బూర్స శ్రీనివాసరావు, షేక్. బుడే తదితరులు పాల్గొన్నారు.

మరుగుదొడ్ల వాడకంపై అవగాహన



ర్యాలీ నిర్వహిస్తున్న మహిళలు

నూజెండ్ల, నవంబర్ 19 (ప్రభ న్యూస్): ప్రపంచ మరుగుదొడ్ల దినోత్సవం సందర్భంగా గ్రామాలలో మరుగుదొడ్ల వాడకంపై ఆదివారం అవగాహన ర్యాలీ నిర్వహించారు స్వచ్ఛభారత్ మండల రీసెర్చ్ కోఆర్డినేటర్ కంచర్ల సుబ్బరామయ్య ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్డి రవికుమార్ ఉపాధ్యాయులు అంగన్వాడి కార్యకర్తలు రమాదేవి ఈఓఏ ధనలక్ష్మి ఉపాధి హామీ సిబ్బంది వీఆర్ఏలు డ్వాక్రా మహిళల తదితరులు పాల్గొన్నారు.

ఐనవోలు ఎస్ఐగా లక్ష్మీనారాయణరెడ్డి



లక్ష్మీనారాయణరెడ్డి

నూజెండ్ల నవంబర్ 19 (ప్రభ న్యూస్): నూజెండ్ల మండల అయినవోలు ఎస్సైగా లక్ష్మీనారాయణ రెడ్డి ఆదివారం బాధ్యతలు స్వీకరించారు గతంలో ఫిరంగిపురం ఎస్సైగా పనిచేస్తూ సాధారణ బదిలీలో భాగంగా అయినవోలు స్టేషన్ కు బదిలీ అయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రతల విషయంలో కఠినంగా వ్యవహరిస్తామన్నారు ఎవరైనా అసంఘటిత కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు ఉంటాయన్నారు

టీడీపీ కార్యకర్త మృతికి నివాళి

గుంటూరు రూరల్ నవంబర్ 19 (ప్రభా న్యూస్) : గుంటూరు రూరల్ మండలంలోని పెద పలకలూరు గ్రామంలో మృతి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త కుందూరు ఏడుకొండల కుటుంబ సభ్యులు ప్రత్తిపాడు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి డాక్టర్ రామాంజనేయులు పరామర్శించి ఓదార్చడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిడిపి పార్టీ నాయకులు, జనసేన పార్టీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని వారి కుటుంబాన్ని ఓదార్చడం జరిగింది.



కుటుంబ సభ్యులను ఓదార్చుతున్న టీడీపీ ఇన్‌ఛార్జి డాక్టర్ రామాంజనేయులు

దేశానికి ఎనలేని సేవలందించిన ఇందిరాగాంధీ

నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి డాక్టర్ చందు సాంబశివుడు

తెనాలి,నవంబర్ 19 ప్రభన్యూస్ : భారతదేశ మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతిని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు.తోలుత స్దానిక మారీసు పేటలోగల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఇందిరాగాంధీ చిత్రపాటాకి బోసురోడ్డులో గల ఇందిరాగాంధీ విగ్రహాని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం ఇన్చార్జి డాక్టర్ చందు సాంబశివుడు పూలమాలవేసి నివాళులర్పించారు. ఆదివారం ఆమేరకు డాక్టర్ చందు సాంబశివుడు మాట్లాడుతూ ఇంధీరాగాంధీ ప్రధానికి గా దేశానికి చేసినసేవలు ఏనలేనివని కొనియాడారు.అమె ప్రధానికిగా పేదలకోసం అనేక సంస్కరణలు చేశారని వెల్లడించారు.బ్యాంకల జాతీయికరణ,గరీబీ హటావో వంటి కార్యక్రమాలుచేసిన ప్రపంచ వ్యాప్తంగా దేశఖ్యాతిని చాటారని నియాడారు. కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు పొన్నూరు నాగసూర్యశిధరరావు,మండల పార్టీ అధ్యక్షుడు కె బుల్లియ్య,నాయకులు పి శివకుమార్, పి స్టీవెన్‌బాబు,షేక్ మాబు,టి శివన్నారాయణ,ఎస్ సుబ్బారావు,ఎస్ కిషోర్,ఎన్ మాదవ,వై శంకరరావు,బీమా రమేష్,కె వీరయ్య,సిహెచ్. పూలేరామ్,బి శ్రీను ,కె బాబురావు,కె వెంకటరావు,కె కృష్ణనామన మల్లిఖార్జునరావు తదితరులు ఉన్నారు.



ఇందిరాగాంధీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న చందు సాంబశివుడు, నాయకులు

బడుగు, బలహీన వర్గాల అభివృద్ధికి ఇందిరాగాంధీ కృషి

పెదకాకాని, నవంబర్ 19 (ప్రభా న్యూస్) : పెదకాని మండల కాంగ్రెస్ అధ్యక్షులు కంతేటి యలమందరావు ఆధ్వర్యంలో పెదకాకాని లూధర్ గిరి కాలనీలో భారతదేశ తొలి మహిళా ప్రధాని ఇందిరా గాంధీ 106 వ జయంతి కార్యక్రమాన్ని ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించి మిఠాయిలు పంచారు ఇందిరా గాంధీ జయంతిని దేశించి కంతేటి యలమందరావు మాట్లాడుతూ భారతదేశ నిర్మాణంలో దీర్ఘకాలికమైన నిర్ణయాలు తీసుకోవడంలో బడుగు బలహీన వర్గాలను హక్కున చేర్చుకోవడంలో బ్యాంకుల జాతీయకరణ ఎన్నో క్రియాశీలకమైన చట్టాలు 30 సంవత్సరాలు ప్రధానమంత్రిగా ఎన్నో సంస్కరణలు చేసి ఈ దేశంలో ఒక ఉక్కు మహిళగా ప్రతిపక్షాల సైతం పొగిడే ఏకైక వ్యక్తి ఇందిరా గాంధీ ఆమె ధైర్య సాహసాలకు మెచ్చి ఆనాటి మాజీ ప్రధాని వాజ్పేయి ఆమెను దుర్గాదేవిగా అభివర్ణించాడు ఈరోజు బడుగు బలహీన వర్గాలు సంతోషంగా ఉన్నారు అంటే



ఇందిరాగాంధీ ఎన్నో కఠినమైన నిర్ణయాల వల్ల భారతదేశంలో ఇన్ని గొప్ప సంస్కరణలు 2024లో రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అయితే తిరిగి ఇందిరమ్మ రాజ్యం స్థాపిస్తాడు అన్న నమ్మకం ఉంది. ఈ కార్యక్రమంలో అగతవరపాడు మాజీ సర్పంచ్ తుమ్మ చిన్న పోల్ రెడ్డి. కండెల నాగరాజు . బత్తుల దాసు. బొందలపాటి పెద్ద రంగయ్య. గిఫ్ట్ మహర్ . బట్టు దిలీప్. దారా రామ్మూర్తి పాల్గొన్నారు

ఘనంగా గ్రంథాలయ వారోత్సవాలు



గ్రంథాలయ వారోత్సవాల్లో పాల్గొన్న విద్యార్థులు

మాచర్ల, నవంబర్19(ప్రభన్యూస్): మాచర్ల పట్టణంలోని శాఖ గ్రంథాలయంలో వారోత్సవాలను గ్రంథాలయ ఇన్చార్జ్ ఫణి భూషణ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్నారు. ఆదివారం స్థానిక గ్రంథాలయంలో కవి సమ్మేళనం కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా రచయిత, కవి పావులూరి సతీష్ హాజరయ్యారు. విద్యార్థులకు కవులు వారి ప్రాముఖ్యతను ఆయన వివరించారు. పుస్తకాలు చదవడం వల్ల కలిగే లాభాలను విద్యార్థులకు క్షుణ్ణంగా తెలిపారు. అనంతరం రచయిత, కవి పావులూరి సతీష్‌ను ఇన్చార్జి లైబ్రేరియన్ ఫణి భూషణ్ శాలువాతో ఘనంగా సత్కరించారు. గ్రంథాలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ పోలిశెట్టి పుల్లారావు, శ్రీనివాసరావు, చిన్న లాల్ సాహెబ్, హెచ్ఎం కిరీటిరెడ్డి, ఉపాధ్యాయిని ఆయేషా బేగం పలువురు పాల్గొన్నారు.

దేశ సమైక్యతకు ఇందిర కృషి మరువలేనిది

ఏపీసీసీ జనరల్ సెక్రటరీ జగన్‌మోహన్‌రెడ్డి

గుంటూరు అర్బన్, నవంబర్19 (ప్రభన్యూస్) : దేశ సమైక్యతకు స్వర్గీయ ఇందిరా గాంధీ సేవలు ప్రశంసనీయమని ఏపీసీసీ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి, గుంటూరు తూర్పు నియోజకవర్గ పార్టీ ఇన్చార్జి మద్దిరెడ్డి జగన్మోహన్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో తన కార్యాలయంలో ఇందిరా గాంధీ జయంతి ఉత్సవాలు నిర్వహించారు. ముందుగా ఇందిరాగాంధీ చిత్రపటానికి పార్టీ నాయకులతో కలిసి జగన్ మోహన్ రెడ్డి నివాళులర్పించారు. కాంగ్రెస్ పార్టీ ఓ బి సి సిటీ చైర్మన్ కిషోర్, మైనార్టీ నాయకులు సయ్యద్ జబీబుల్లా, యువజన కాంగ్రెస్ నాయకులు జానీ భాష, మొహమ్మద్ అలీ,కాంగ్రెస్ సీనియర్ నాయకులు బిజినపల్లి రాము పాల్గొన్నారు.



ఇందిరాగాంధీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న జగన్‌మోహన్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు

మహిళలు అన్ని రంగాల్లో చైతన్యం కావాలి

ప్రభుత్వ వైద్యురాలు పుష్పప్రియాంక

పెదకాకాని నవంబర్ 19(ప్రభ న్యూస్) : 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా పెదకాకాని లూథరగిరి కాలనీ నందు గ్రంథాలయ అధికారి వేముల విజయకుమార్ అధ్యక్షతన మహిళా దినోత్స వం కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్ర మానికి ముఖ్యఅతిథిగా గుంటూరు గవర్నమెంట్ హాస్పిటల్ పిల్లల వైద్య నిపుణులు పుష్పప్రియాంక పాల్గొన్నారు, మహిళా దినోత్సవ ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా మహిళా దినోత్సవ నిర్వహించటం జరుగుతుంది. ఆమె చిత్ర పటానికి పూలమాలవేసి నివాళు లర్పించడం జరిగినది. విద్యార్థిని విద్యార్థులకు మ్యూజికల్ చైర్స్ పోటీలను , మెహందీ పోటీలను పరుగు పందెం పోటీలను కప్పగంతుల పోటీలను నిర్వహించడం జరిగినది. డాక్టర్ పుష్ప ప్రియాంక మాట్లాడుతూ కుటుంబం సమాజంలో గౌరవ స్థితికి వెళ్లాలంటే ఆ కుటుంబంలోని మహిళలు చైతన్య వంతులై ఉండాలని, ఆ స్థితికి రావాలి అంటే తప్పనిసరిగా మహిళలు విద్యావంతులై ఉండాలని పేర్కొన్నారు. మహిళలు చదువులో రాణించటం కొరకు ప్రభుత్వం వారు 33 రిజర్వేషన్ ఇచ్చి వారికి అండగా ఉంటుంది .కావున బాలికలు అందరు కూడా గ్రంథాలయాలకు వచ్చి అక్కడ ఉన్న పుస్తకాలను చదువుకొని దేశంలో ఉన్నత స్థితికి వెళ్లిన మహిళల జీవిత చరిత్రను చదువుకొని వారి అడుగుజాడల్లో నడిచి సమాజంలో వారి కాళ్లపై వాళ్లు నిలబడి ఉన్నత స్థానంలో ఉండాలని పేర్కొన్నారు. ప్రభుత్వం వారు దిశా చట్టం అమలుపరిచి మహిళలకు చిన్న ఇబ్బంది కలిగిన వెంటనే రెస్పాండ్ అయి వారికి రక్షణగా పోలీసు వారు ఉండేటట్టుగా ఈ చట్టాన్ని తయారు చేసి ఉన్నారు .కావున ఎవరైనా మహిళలకు ఇబ్బందులు ఎదురైతే దిశా యాప్ డౌన్లోడ్ చేసుకొని పోలీసు వారి సహాయ సహకారాలు తీసుకోవాలని తెలిపి ఉన్నారు. కావున విద్యార్థులకు అర్థమయ్యే లాగున దిశా చట్టం గురించి మరియు మహిళా సాధికారత గురించి వివరించడం జరిగినది ఈ కార్యక్రమంలో ఉమెన్ హెల్ప్ లైన్ కౌన్సిలర్ స్రవంతి, మరొక ఉద్యోగి జ్యోతిర్మయి పాల్గొన్నారు.



ఇందిరాగాంధీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న అతిథులు, చిన్నారులు

మహిళా సాధికారతపై అవగాహన



ఇందిరాగాంధీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న మహిళలు

దుగ్గిరాల, నవంబర్ 19 (ప్రభ న్యూస్) : 56వ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా మహిళా సాధికారతపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతిని పురస్కరించుకొని ఆమె ఇతర పటానికి పూలవమాలవేసి నివాళులర్పించారు.మహిళా మండలి సభ్యురాలు జంపాల కుసుమకుమారి మహిళా సాధికారత మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కార మార్గాలు పలు అంశాలపై మాట్లాడారు. రిటైర్డ్ ప్రొఫెసర్ లలితానంద ప్ర సాద్ దిశా చట్టం గురించి మహిళలకు వివరించారు. సాధికారతను కోసం ప్రతి ఒక్కరు పని చేయాలని వారు అన్నారు.గ్రంథాలయవారోత్సవాలను గ్రంథాలయ ఇన్చార్జ్ బి.జ్యోతి పర్యవేక్షించారు. కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు విమల, స్వరూపరాణి పాటకులు పాల్గొన్నారు.

ఇందిరాగాంధీకి కాంగ్రెస్ నివాళులు



నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

మంగళగిరి, నవంబర్ 19 ప్రభ న్యూస్: కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ కాంగ్రెస్ సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం భారత తొలి మహిళా ప్రధాని స్వర్గీయ ఇందిరాగాంధీ 106 జయంతి కార్యక్రమం జరిగింది. ఇందిరా గాంధీ చిత్రపటానికి కమిటీ కన్వీనర్ షేక్ సలీం, నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సలీం మాట్లాడుతూ బ్యాంకుల జాతీయకరణ, 20 సూత్రల పథకముల ద్వారా పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు ఉపాధి కల్పించారన్నారు. ఇందిరా గాంధీ ఆశయ సాధనకై కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసి 2024 ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాపు సాధికారక చైర్మన్ రేమినిశెట్టి హనుమంతరావు, పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కూర్మాల రాధిక, నాయకులు గోలి సాంబశివరావు, చిలకా కార్తీక్, దామర్ల వీరప్రసాద్, కురగంటి చినరత్తయ్య, బొడ్డు రామారావు తదితరులు పాల్గొన్నారు. అనంతరం నగరపాలక సంస్థ కార్యాలయం వద్ద ఉన్న శ్రీమతి ఇందిరాగాంధీ విగ్రహానికి క ూడా నాయకులు పూలమాలవేసి నివాళులర్పించారు.

మల్లె విజయ మరణం పార్టీకి తీరని లోటు

గుంటూరు అర్బన్,నవంబర్ 19 (ప్రభ న్యూస్) : టీడీపీ మహిళ రాష్ట్ర అధికార ప్రతినిధి మల్లె విజయ పెదకర్మ కార్యక్రమం స్థానిక శ్రీనివాసరావు తోటలోని ఆమె నివాసం వద్ద నిర్వహించారు. ముందుగా విజయ చిత్రపటానికి గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ నేతలు వడ్డెర సాధికార సమితి అధ్యక్షులు వడ్డే వెంకట్ తో పాటు టిడిపి నేతలు నివాల్లార్పించారు. వడ్డే వెంకట్ మాట్లాడుతూ మల్లె విజయను కోల్పోవటం తెలుగుదేశం పార్టీకి తీరని లోటని ఆవేదన వ్యక్తం చేశారు.పార్టీ కి నిబద్ధతగా ఉంటూ,ప్రతి ఎన్నికల్లో పార్టీ గెలుపుకు కృషి చేసారని గుర్తు చేశారు. మాల్లే ఈశ్వరావు,గాలం వెంకటేశ్వర్లు, ముట్టినేని రాజేష్,ఈరంటి వర ప్రసాద్ బాబు లు హాజరయ్యి నివాళులర్పించారు.



మల్లె విజయ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న టీడీపీ నాయకులు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యామ్నాయ పార్టీగా 'బీసీవై'

'బీసీవై' పార్టీ జాతీయ అధ్యక్షుడు బోడె రామచంద్రయాదవ్

మంగళగిరిలో పార్టీ రాష్ట్ర కార్యాలయం ప్రారంభం



కార్యాలయ ప్రారంభోత్సవ పూజా కార్యక్రమంలో పాల్గొన్న రామచంద్రయాదవ్

మంగళగిరి నవంబర్ 19 ప్రభ న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పేద, బలహీన వర్గాల అభివృద్ధికి ప్రత్యామ్నాయ పార్టీగా బీసీవై పార్టీ ఈ ఏడాది జులై 23వ తేదీన ఆవిర్భ వించిందని ఆ పార్టీ జాతీయ అధ్యక్షులు రామచంద్ర యాదవ్ అన్నారు. ఆదివారం గుంటూరు జిల్లా మంగళగిరి నగరంలో ఏర్పాటు చేసిన బీసీవై రాష్ట్ర కార్యాలయాన్ని రామచంద్ర యాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ నాలుగు మాసాలు రాష్ట్రవ్యాప్తంగా విస్తృతంగా పర్యటించి పార్టీ బలోపే తానికి కృషి చేస్తున్నామన్నారు. రాష్ట్రం విడిపోయాక అధికారం చేపట్టిన పార్టీలు రాష్ట్రాన్ని దోసుకు తిన్నాయని విమర్శిచారు. పార్టీని బలోపేతం చేస్తూ వైస్సార్సీపీ ప్రభుత్వం చేస్తున్న అవినీతి అక్రమాలపై పై పోరాటం చేస్తున్నాం.. వైస్సార్సీపీ అధికారం లోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి, మంత్రులు ఎమ్మెల్యేలు దోపిడీ చేస్తున్నారని రామచంద్ర యాదవ్ అన్నారు. విజయవాడ టు పులివెందుల వెళ్లి పోలీస్ స్టేషన్ లో సీఎం జగన్ పై కేసు నమోదు చేయనున్నట్లు ఆయన వెల్లడించారు. -జగన్ తో పాటు ఆ పార్టీ నేతలు అందరిపై కేసులు పెట్టి అక్రమాలకు అడ్డు కట్ట వేస్తామన్నారు. వచ్చే ఎన్నికల్లో అన్ని స్థానాల్లో పోటీ చేసి మా సత్తా చాటుతామన్నారు. రాష్ట్ర, జిల్లా స్థాయిల్లో అన్ని కమిటీలు ఏర్పాటు చేయడం జరుగుతుంద న్నారు. 48 మంది అభ్యర్థులను తెలంగాణ రాష్ట్రంలో బీసీవై పార్టీ నుండి పోటీలో పెట్టడం జరిగిందన్నారు. టిడిపి జనసేన పార్టీలతో కలిపి పోటీ చేస్తారని మీడియా అడిగిన ప్రశ్నకు రామచంద్ర యాదవ్ సమాధానం ఇస్తూ రాష్ట్రములో ఏ పార్టీతో పొత్తు లేకుండా అన్ని స్థానాల్లో సింగిల్ గా పోటీ చేస్తామని ఆయన వివరించారు. పెద్దిరెడ్డి అధికారం ఉపయోగించుకొని చేసిన అవినీతిని కేంద్ర ప్రభుత్వం తగిన చర్యలు తీసు కుంటుందన్నారు. చంద్ర బాబు పై చర్య కక్ష సాదింపే నని 36 మందిని అరెస్ట్ చేయకుండా ఆయన ఒక్కరిని అరెస్ట్ చేయటం దారుణం అన్నారు. టీడీపీ భవిష్యత్ కి గ్యారెంటీ ఇచ్చి ఉంటే 2019 లో వైస్సార్సీపీ అధికారం లోకి వచ్చి ఉండేది కాదని అధికార ప్రతిపక్ష పార్టీలపై వ్యతిరేకిస్తున్న వారందరూ మా బీసీవై పార్టీ వైపు చూస్తున్నారని ఎస్సీ ఎస్టీ, బీసీ మైనార్టీ సమస్యల పరిష్కా రానికి రాష్ట్ర అభివృద్ధి పథంలో తీసుకురావడానికి మా పార్టీ ఎంతో కృషి చేస్తుందని రామచంద్ర యాదవ్ ధీమా వ్యక్తం చేశారు. బీసీవై పార్టీ పేరయం కార్యాల ప్రారంభో త్సవంలో రాష్ట్ర నలుమూలల నుండి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రామచంద్రయాదవ్

21న బీసీలకు ప్రభుత్వ నమ్మక ద్రోహంపై ఐక్య పోరాటం



మోదుగుల చంద్రశేఖర్

పెదకూరపాడు నవంబర్ 19 (ప్రభ న్యూస్) : ఈనెల 21 న జరగబోయే బీసీలకు ప్రభుత్వ నమ్మక ద్రోహం పై ఐక్య పోరాటం కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని టిడిపి శాలివాహన సాధికార సమితి రాష్ట్ర కమిటీ సభ్యులు మోదుగుల చంద్రశేఖర్ అన్నారు. ఈ కార్యక్రమం పలనాడు జిల్లా తెలుగుదేశం పార్టీ బీసీ విభాగం ఆధ్వర్యంలో మంగళవారం నరసరావు పేటలో టీడీపీ బీసీ సెల్ ఆధ్వర్యంలో ఇతర బీసీ సంఘాల కలసికట్టుగా జరుగుతున్న సమావేశానికి నియోజకవర్గంలోని అన్ని బీసీ సంఘ నాయకులు కార్యకర్తలు హాజరు కావాలని టీడీపీ సాలి వాహన సాధికార సమితి రాష్ట్ర కమిటీ సభ్యులు మోదుగుల చంద్రశేఖర్ అన్నారు.ఈ సమావేశంలో బీసీల మీద జరుగుతున్న దాడులు గురించి మరియు రానున్న ఎన్నికలలో బీసీల పాత్రగురించి చర్చించటం జరుగుతుందని, పల్నాడు జిల్లాలోని బీసీనాయకులు అందరూ పాల్గొనాలని కోరారు. నరసరావు పేటలోని జమిందార్ పంక్షన్ హాలులో ఈ కార్యక్రమం జరుగుతుంది అని ఆయన తెలిపారు.

వైసీపీ హయాంలోనే సువర్ణ పాలన



మాట్లాడుతున్న బూడిద శ్రీనివాసరావు

మాచర్ల నవంబర్19 (ప్రభ న్యూస్): వైయస్సార్సీపి హయాంలో సువర్ణ పాలన జరుగుతున్నట్లు మాచర్ల ఎంపీపీ బూడిద మంగమ్మ తనయుడు బూడిద శ్రీనివాసరావు అన్నారు. మండల పరిధిలో ఈనెల 26 నుండి నిర్వహించనున్న కుల గణన, ఆడుదాం ఆంధ్ర, ఐహెచ్ఎల్ అంశాలపై సంబంధిత అధికారులతో బూడిద శ్రీనివాసరావు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వవిప్, శాసనసభ్యులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, పిన్నెల్లి వెంకట్రామిరెడ్డిల ఆదేశాల మేరకు సంబంధిత అధికారులు యుద్ధ ప్రాతిపదికన కులగణన నిర్వహించాలని సూచించారు. అలాగే గ్రామస్థాయిలో ఆడుదాం ఆంధ్ర అనే బృహత్తర కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు తెలిపారు. తద్వారా గ్రామస్థాయిలో గ్రామస్తుల ందరినీ ఉత్తేజపరుస్తూ వారి సౌకర్యార్థం ఆటల పోటీలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. అలాగే గ్రామస్థాయిలో బహిరంగ మలవిసర్జన నిర్మూలన కొరకు మరుగుదొడ్లను తక్షణమే నిర్మాణాలను పూర్తిచేయాలని అధికారులకు సూచించారు. వైసిపి ప్రభుత్వం ప్రతి ఒక్కరి సంక్షేమాన్ని ఆకాంక్షిస్తూ గ్రామాల అభివృద్దే లక్ష్యంగా పాలన చేస్తుందన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా సీఎం జగన్ నేతృత్వంలో ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, యువ నాయకులు పిన్నెల్లి వెంకట్రామిరెడ్డిల ఆధ్వర్యంలో ప్రజా రంజక పాలన నియోజకవర్గంలో కొనసాగుతుందన్నారు.

రాత్రి వేళల్లో పోలీసుల బందోబస్తు



రాత్రి సమయంలో బందోబస్తు నిర్వహిస్తున్నపోలీసులు

గుంటూరు ఈస్ట్ క్రైమ్ నవంబర్ 19 (ప్రభ న్యూస్) : పాత గుంటూరు పోలీస్ స్టేషన్ పరిధిలో రాత్రి సమయంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగ కుండా ఉండేందుకు రాత్రి సమయంలో పోలీసు బందోబస్తు నిర్వహిస్తున్నారు, ఆర్టీసీ కాలనీ, మనీ హోటల్, ఆనందపేట, తదితర ఏరియాలలో నైట్ పెట్రోలు నిర్వహిస్తూ పది తర్వాత ఎటువంటి షాపులు ఉండకూడదని పోలీసు వారు షాపు లు మూయిస్తున్నారు, ఎవరైనా సరే రాత్రి సమయంలో గొడవలు చేసిన ఎడల వారిపై కఠిన చర్యలు ఉంటాయని పాత గుంటూరు సిఐ ఎం.వి సుబ్బారావు తెలిపారు,

తల్లిదండ్రులకు పిల్లవాడి అప్పగింత



పిల్లవాడిని తల్లిదండ్రులకు అప్పగిస్తున్న పోలీసులు

గుంటూరు ఈస్ట్ క్రైమ్ నవంబర్ 19 (ప్రభా న్యూస్) : సరదాగా పిల్లలు తో కలసి ఆదివారం గాంధీ పార్క్ వెళ్లిన కుటుంబ సభ్యులుతన కుమా రుడు పరిమి రిషిత్ ఏడు సంవత్సరాలు తప్పి పోయి నాడు, కమ్మ వర్కర్స్ కాలనీ, 2వ లైన్, నల్లచెరువు గుంటూరు.. అను పిల్లవాడు, తప్పిపోగా, లాలపేట పోలీసులు తిరిగి, పిల్లవాడిని తల్లిదండ్రులకు అప్పగించారు, ఆ తల్లిదండ్రులు లాలాపేట ఏఎస్ఐ కరుణాకర్ కి కానిస్టేబుల్ సుబ్బారావుకి కృతజ్ఞతలు తెలిపారు.

వైసీపీ పాలనలో రోడ్లు గుంతలమయం

గిద్దలూరు, నవంబర్ 19 (ప్రభ న్యూస్) : అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన జగన్ రెడ్డి రాష్ట్రంలోని సహజ వనరులను దోచుకోవటమే పనిగా పెట్టుకున్నారే తప్ప, ఒక తట్ట మట్టి పోసి ఒక్క గుంత కూడా పూడ్చలేదని గిద్దలూరు టీడీపీ, జనసేన ఇంచార్జలు ముత్తుముల అశోక్ రెడ్డి, బెల్లంకొండ సాయిబాబులు పై ధ్వజమెత్తారు. చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ ల ఆదేశాల మేరకు గుంతల ఆంధ్రప్రదేశ్ కు దారేది కార్యక్రమంలో భాగంగా గిద్దలూరు నుండి నరవ వెళ్ళే ఆర్ అండ్ బి రోడ్డు, పాములపల్లె వెళ్ళే రోడ్డుల పై టీడీపీ జనసేన పార్టీల ఆధ్వర్యంలో ఆదివారం నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో సరైన రోడ్లు లేక రోడ్లన్నీ గుంతలు ఏర్పడి ప్రజలు ఇబ్బందులు పడుతుంటే వైసీపీ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు మొద్దు నిద్ర పోతుందని, అధికారంలోకి వచ్చి నాలుగు సంవత్సరాల ఏడు నెలలు దాటినా గ్రామాల్లో ఒక్క అభివృద్ధి కార్యక్రమం అయిన చేశారా అని ప్రశ్నించారు. ప్రజా సంక్షేమం చేస్తామని గద్దెనెక్కి మాట తప్పిన జగన్ రెడ్డికి రోడ్డు పై గుంతలు పూడ్చలేని వైసీపీ ప్రభుత్వానికి రాష్ట్రాన్ని పాలించే అర్హత లేదని, ప్రజల సొమ్ముతో గాలిలో స్వైర విహారం చేసే జగన్ రెడ్డి కి, రోడ్డు పై ప్రయాణం చేస్తే ప్రజల కష్టాలు తెలుస్తాయని అన్నారు. వైసీపీ ప్రభుత్వానికి చరమగీతం పాడేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని, అభివృద్ధి సంక్షేమం టీడీపీ జనసేనల ఉమ్మడి ప్రభుత్వంతోనే సాధ్యమని ప్రజల మద్దతుతో రాబోయే ఎన్నికల్లో విజయకేతనం ఎగరేస్తామని, అభివృద్ధి అంటే ఏమిటో చేసి చూపిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షులు సయ్యద్ శానేశావలి, మండల అధ్యక్షులు మార్తాల సుబ్బారెడ్డి, జడ్పీటీసీ బుడతా మధుసూదన్ యాదవ్, పట్టణ కౌన్సిలర్లు చిన్న శ్రీనివాస రెడ్డి, బిల్లా రమేష్ యాదవ్, బూనబోయిన చంద్రశేఖర్ యాదవ్, దుత్తా బాలీశ్వరయ్య, ఉలాపు బాలచెన్నయ్య, ఎలిశెట్టి వెంకటప్ప, బొజ్జా రంగనాథ్, మోడీగారి కృష్ణ, గోపారపు గోపాల్ రెడ్డి, షేక్ మహబూబ్ బాషా, బోయిలపల్లి కిషోర్, షేక్ మదార్ వలి, సుండీ వెంకటరమణ, కర్నాటి రామసుబ్బారెడ్డి, భూపాల్ యాదవ్, రామకృష్ణ యాదవ్, కడియం శేషగిరి, పందిళ్ళపల్లి శ్రీనివాసులు, వేములపాటి చంటి, గిద్దలూరు మధు, కంచర్ల కిరణ్, గోడి ఓబుల్ రెడ్డి, కృష్ణారెడ్డి, జనసేన జిల్లా కార్యదర్శి లంకా నరసింహారావు, అర్ధవీడు మండల అధ్యక్షుడు కలగొట్ల అల్లురయ్య, రాచర్ల మండల అధ్యక్షుడు అలిశెట్టి వెంకటేశ్వర్లు, గిద్దలూరు మండల అధ్యక్షుడు అంద్రాజుల రాజశేఖర్, బెస్తవారపేట మండల అధ్యక్షుడు ముంతల మధు సూదన్ రెడ్డి, సిద్దం వెంకటేశ్వర్లు, పెద్ది రామచంద్రుడు, తుమ్మలపల్లి లోకేష్, ఉలాపు లింగమయ్య, కువ్వారపు దేవరాజ్, పగడాల రామప్రసాద్, వడగరాజు తిమ్మ రావు, పగడాల ప్ర సాద్, తోటకూరి కొండయ్య మరియు టీడీపీ జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.



గిద్దలూరులో గుంతల రోడ్లపై నిరసన తెలుపుతున్న టీడీపీ, జనసేన నాయకులు

గుంతల రోడ్లు ఇంకా ఎన్నాళ్ళు..?

చీమకుర్తి, నవంబర్ 19 (ప్రభన్యూస్) : మండల తెలుగుదేశం, జనసేన పార్టీ ల ఆధ్వర్యంలో గుంతల రోడ్డు పరిశీలించారు. ఈ కార్యక్రమం నకు ముఖ్య అతిధిగా టీడీపీ ఇంచార్జ్ బి యన్ విజయకుమార్ ముఖ్య అతిధిగా విచ్చేశారు. ఈ సందర్భంగా విజయకుమార్ మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం అధికారం లోకి వచ్చాక, రోడ్డులకు ఒక్క పైసా కర్చు పెట్టిన దాఖలాలు లేవు, అందువల్ల రోడ్లు అన్ని గుంతలు, గోతులు, పడి, ప్రయాణం ప్రమాదం గా మారుతుంది అన్నారు. ఈ కార్యక్రమం లో టీడీపీ నాయకులు గొట్టిపాటి రాఘవరావు, గొల్లపూడి సుబ్బారావు, మన్నం ప్రసాద్,కాట్రగడ్డ రమణయ్య, ఉన్నం సుబ్బారావు,పునాటి వెంకట్రావు,చీమకుర్తి మండల అధ్యక్షులు పల్లపు శివప్రసాద్, ప్రకాశం జిల్లా ఐటీ కోఆర్డినేటర్ యాదాల కోటేశ్వరరావు, ప్రకాశం జిల్లా ఆర్గనైజేషన్ కమిటీ సభ్యులు కమతం అనిల్, చీమకుర్తి మండల ఉపాధ్యక్షులు ముత్యాల సురేష్, మండల నాయకులు దరిమడుగు నాగరాజు, తోట సుధాకర్, తాతినేని శ్రీరామ్, ధారనాసి చందు, సుంకర మురళి ,మావిల వెంకటరావు, వెన్నుకోట కృష్ణ, ఇంగిశెట్టి బ్రహ్మం, జొన్నలగడ్డ కోటిజనసేన నాయకులు.. తదితరులు పాల్గొన్నారు.



గుంతలను పరిశీలిస్తున్న టీడీపీ, జనసేన నాయకులు

అక్రమ ఇసుకకు అడ్డుకట్ట

- మైనింగ్ అధికారులు ఉత్తర్వులు
- మైనింగ్ నిబంధనలు బేఖాతర్
- బాధ్యతను మరిచిన రెవెన్యూ, పంచాయితీరాజ్



మైనింగ్ ఇచ్చిన ఉత్తర్వులు

జరుగుమల్లి, నవంబరు 19 (ప్రభ న్యూస్) : అక్రమ ఇసుకకు అడ్డుకట్ట వేయటమే లక్ష్యంగా భూగర్భ జల,వనరుల శాఖ అధికారులు ,నిబంధనలతో ఉత్తర్వులు ఇచ్చి,అక్రమ ఇసుకాసురులకు అడ్డుకట్ట వేశారు. దాన్ని అమలు చేయడం లో రెవిన్యూ,పంచాయితీ, ఎస్ ఈ బి అధికారుల అలసత్వం తో అక్రమ ఇసుక తరలిపోతూనే ఉంది. జరుగుమల్లి,చిరుకురపాడు, చతుకుపాడు,కామేపల్లి, గ్రామాల పరిధిలో పాలేరు లో ప్రభుత్వ భూముల్లో, ప్రవేటు భూముల్లో ఇసుక తరలించకూడదని, జరుగుమల్లి మండలంలోని రెవిన్యూ అధికారులకు, ఆయా పంచాయితీ అధికారులకు,ఎస్ ఈ బి,పోలీస్ అధికారులకు మైన్స్ అధికారులు లేఖ 268/2019 ప్రకారం ఉత్తర్వులు ఇచ్చారు. భూగర్భ జల వనరుల శాఖ నిబంధనలు అతిక్రమించిన వారిపై చట్టపరమైన చర్యలు ఉంటాయని, మైన్స్ శాఖ ఉత్తర్వుల్లో తెలిపారు. జరుగుమల్లి మండలంలో అక్రమ ఇసుకపై ఆంధ్రప్రభ కథనాలతో మైన్స్ అధికారులు ఉత్తర్వులు ఇవ్వటం జరిగింది. ఆయా గ్రామాల్లో అక్రమ ఇసుక తరలించకుండా మైన్స్ అధికారుల ఆదేశాల మేరకు దండోరా వేసి,అక్రమ ఇసుకకు అడ్డుకట్ట వేయాలని, దానికి అన్ని శాఖల అధికారులు తమ పరిధిలో నిబంధనలు పాటించలని, భూగర్భ వనరుల అధికారుల ఉత్తర్వుల్లో తెలిపారు. బాధ్యత మరసిన రెవిన్యూ, పంచాయితీ అధికారులుమైన్స్ శాఖ అధికారులు ఉత్తర్వుల్లో రెవిన్యూ,పంచాయితి అధికారులకు, అక్రమ ఇసుక ని ఆడ్డుకొని, కేసులు నమోదు చేయాలన్న, ఆదేశాలను భేఖాతారు చేసిన పరిస్థితులు జరుగుమల్లి మండలంలో కనిపిస్తున్నాయి. గ్రామాల్లో దండోరా వేయకపోవటం, అక్రమ ఇసుక తరలించే వాహనాలను పట్టుకొక పోవటం, చేస్తూ, ప్రభుత్వ నిబంధనలను భేఖాతారు చేస్తున్నారని, పలువురు మండిపడుతున్నారు. ఏ ఒక్క శాఖ అధికారులు, పనులు చేయలేరని, అన్ని శాఖ ల అధికారులు సమన్వయంతో పని చేసి,ప్రభుత్వానికి మంచి పేరు తేవాల్సిన సమయంలో రెవిన్యూ,పంచాయితీ అధికారులు, మైన్స్ అధికారుల ఉత్తర్వులను, భేఖాతారు చేయటం లోని మతలబులెంటాని ! పలువురు ప్రశ్నిస్తున్నారు.ఇకనైనా ప్రభుత్వ ఆదేశాల మేరకు మైన్స్ ఉత్తర్వులను రెవిన్యూ, పంచాయితీ అధికారులు అమలు చేసి,అక్రమ ఇసుకకు అడ్డుకట్ట వేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని, దానితో ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందని పలువురు కోరుతున్నారు.

వైసీపీ నుంచి టీడీపీలోకి పలువురు చేరిక



టీడీపీలో చేరిన పలువురు నాయకులు

సంతనూతలపాడు, నవంబర్ 19 (ప్రభన్యూస్) : మండలంలోని మైనంపాడు గ్రామంలోని వైయస్ఆర్ సిపి కి చెందిన 40 కుటుంబాలు ఆదివారం తెలుగుదేశం పార్టీలోకి చేరారు. మాజీ ఎమ్మెల్యే బిఎన్ విజయ్ కుమార్ వీరికి పార్టీ కండువ కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానం పలికారు. గత నాలుగు సంవత్సరాల నుండి వైఎస్ఆర్సిపి ప్రభుత్వం మైనంపాడు గ్రామంలో ఎటువంటి అభివృద్ధి పనులు చేయలేదు. ప్రభుత్వ పథకాలు తమకు అందలేదని పార్టీలో చేరిన వారు తెలిపారు. గత తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంలో చంద్రబాబు నాయుడు నాయకత్వంలో తమ గ్రామం ఎంతో అభివృద్ధి చెందిందని, సంక్షేమ పథకాల ద్వారా తమ కుటుంబాలకు లబ్ధి చేకూరిందని, మళ్లీ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాలని కోరుకుంటూ 40 కుటుంబాలువిజయ్ కుమార్ సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరడం జరిగింది. రాబోయే కాలంలో ఇంకా వైసీపీ నుండి తెదేపాలోకి భారీగా చేరికలు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మద్దినేని హరిబాబు, రాష్ట్ర టిడిపి సెక్రెటరీ అడక స్వాములు, ఆళ్ల అవినాష్, రాయపాటి అనిల్, పెరుగు రాము, ఎడ్లూరు నాగరాజు, కాకర్ల గోవిందయ్య, మన్నం వెంకట్రావు, మాదాల భాస్కర్, ఎస్కె మస్తాన్ వలి, శ్రీను, బాషా, పాపయ్య, తదితరలు పాల్గొన్నారు.

2024 ఎన్నికల్లో వైసీపీకే పట్టం



ఉప సర్పంచ్ యాదాల సాయి

పామూరు, నవంబర్ 19 (ప్రభ న్యూస్) : రానున్న ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలు మళ్ళీ వైకాపాకే పట్టం కట్టేందుకు సిద్ధంగా ఉన్నట్టు ఉప సర్పంచ్, వైకాపా మండల యువజన శాఖ అధ్యక్షుడు యాదాల వెంకట సాయి కిరణ్ అన్నారు. శనివారం యాదాల సాయి ఆంధ్రప్రభ ప్రతినిధితో మాట్లాడుతూ... వైసీపీ ప్రభుత్వ పథకాలను కాపీ కొడుతూ కేవలం పేర్లు మార్చి ప్రజల్ని ఏమార్చాలని చూస్తున్న తెదేపా ఈసారి ఎన్నికల్లో ఎదురుదెబ్బను ఎదుర్కోక తప్పదని జోస్యం చెప్పారు. వైకాపా పథకాల్లో ఒకటైన అమ్మఒడికి తల్లికి వందనం అని పేరు మార్చి ప్రజల్లోకి తీసుకెళ్ళి ఓట్లు దండుకోవాలని చూస్తున్న తెదేపాకు రాజకీయంగా చరమగీతం పాడి విశ్రాంతినిచ్చేందుకు ప్రజలు నిశ్చయించుకున్నట్టు సాయి తెలిపారు.ఇక స్థానిక ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ గురించి సాయి మాట్లాడుతూ...ఇటీవల నియోజకవర్గ కేంద్రమైన కనిగిరిలో జరిగిన సామాజిక సాధికార బస్సు యాత్ర విజయవంతం కావడం బుర్రాపై ప్రజలకున్న అభిమానాన్ని, నమ్మకాన్ని నిరూపించిందని సాయి పేర్కొన్నారు.ఈ కార్యక్రమానికి జనాదరణ లభించడంతో బుర్రా మరోసారి టికెట్ దక్కించుకుని, హ్యాట్రిక్ విజయాన్ని సాధించబోతున్నారు అనేందుకు సంకేతాలని సాయి తెలిపారు. పామూరు మండలంలో ఎంపీపీ గంగసాని లక్ష్మీ, మండల పార్టీ అధ్యక్షులు గంగసాని హుసేన్ రెడ్డిల ఆధ్వర్యంలో పార్టీ అత్యంత పటిష్టంగా ఉందని ఇవన్నీ రేపటి ఎన్నికల్లో గెలుపుకు పునాదులుగా నిలబడతాయని సాయి పేర్కొన్నారు.తద్వారా ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్రెడ్డి మరోమారు అధికారాన్ని అందుకోబోతున్నారని సాయి వెల్లడించారు.

శివనామస్మరణతో మార్మోగిన శివాలయాలు

టంగుటూరు, నవంబర్ 19(ప్రభ న్యూస్) : శివనామస్మరణతో శివాలయాలు మార్మోగాయి. మండలంలోని జమ్మలపాలెంలో 108 శక్తి పీఠ సమేత 1116 మహ లింగ పంచముఖేశ్వర స్వామి ఆలయం ఆదివారం కార్తీక మాసంలో కోటి సోమ వారం సందర్భంగా భక్తులు తో కిటకిటలాడింది. తెల్లవారుజామున నుంచి స్వామి దర్శనానికి భక్తులు బారులు తీరారు. భక్తులు అభిషేకాలు. మహాలింగోద్భవ ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులూ లేకుండా టంగుటూరు ఎస్ఐ షేక్ ఖాదర్ భాషా ఆలయ కమిటీ తో మాట్లాడి ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. మండలంలోని అనంతవరం పంచాయతీ పరిధిలోని పసుపు కుదురు. మర్లపాడు పలు గ్రామాల్లో శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి.



భక్తులతో కిటకిటలాడుతున్న జమ్మలపాలెం శివాలయం

అనధికార కుళాయిలతో ఆదాయానికి గండి..?

-ఏటా మంచినీటి అవసరాలకు రూ.కోట్లలో ఖర్చు
-లీకుల కోసం ప్రతి ఏడాది రూ.30-40లక్షల ఖర్చు
-దశాబ్దకాలంగా ట్యాప్ ఇన్‌స్పెక్టర్ లేకపోవడం గమనార్హం
-ఇక్కడ ఫిట్టరే ఇన్-చార్జి ట్యాప్ ఇన్‌స్పెక్టర్
-నత్తనడకన అమృత పథకం పనులు



చిలకలూరిపేట టౌన్, నవంబర్ 19 ప్రభ న్యూస్ : మునిసిపల్ అధికారుల లెక్కల ప్రకారం పట్టణంలో సువారు 12 వేల కు పై చిలుకు మునిసిపల్ అక్రమ కుళాయి లు ఉంటే ఒక్క పురుషోత్తమ పట్నంలోనే అనధికార ట్యాప్ లు 12 వందల పై చిలుకు ఉన్నాయని గతంలో 8 వందలకు పై చిలుకు పై బడి నోటీసులు ఇచ్చారనీ, అసేశే మెంట్ నెంబర్ కు ఎదురుగా వారి పేర్లు డోర్ నెంబర్ లతో సహా గుర్తించటం జరిగింది , సచి వాలయం సిబ్బంది కూడ ఎలాంటి సమా చారం సంబంధిత అధికారుల దృష్టికి తీసుకు వెళ్ళాక పోవడం గమనార్హం ,ఇంకా కొన్ని కుళాయి లు పబ్లిక్ ట్యాప్ లు అనధికారికంగా అనుమతులు లేకుండా నివాస ల లో వాడుకుంటూ ,ఎవరైనా ప్రశ్నిస్తే మున్సిపల్ కమిషనర్, డి ఈ లతో మేము మాట్లాడుకుంటాం ,అని వచ్చిన అధికారులకు బెదిరింపులకు పాల్పడుతు, పబ్బం గడుపుకుంటు న్నరనీ.మున్సిపాలిటీకి నీటి పన్ను చెల్లించని వారు పుష్కలంగా మున్సిపాలిటీ నీళ్లను వాడుకుంటు న్నారు పన్నులు చెల్లించి మేము నీటి కోసం ఉదయం 7 గంటల నుండి 11 గంటల దాకా ఎదురుచూపులు తప్పడం లేదని అక్కడ స్థానికులు బాహటంగానే విమర్శలు గుప్పిస్తు అధికారుల తీరుపైఅసహనం వ్యక్తం చేస్తున్నారు.

ఏటా పట్టణ ప్రజల మంచినీటి అవసరాల కోసం కోట్ల రూపాయలు నిధులు వెచ్చిస్తున్నారు, మంచినీటి సరఫరాలో లీకుల కారణంగా ప్రజలకు అంతరాయం కలగ కుండా నీరు వృధా కాకుండా ఉండేందుకు లీకుల మరమ్మత్తుల కోసం ప్రతి ఏటా 30,నుంచి 40 లక్షలు ఖర్చు అవుతుంది దీంట్లో కూడా పెద్ద ఎత్తున అవినీతి చోటు చేసుకుంటుంది , వడ్డించే వాడు మనవాడైతే ఎక్కడున్నా తనకు దక్కవలసిందే తన వద్దకే వస్తుందనే సామెత చందంగా, లక్ష మంది జనాభా కలిగిన పేట మున్సిపాలిటీ గ్రేడ్ 1 మున్సిపాలిటీగా అభివృద్ధి చెందిన కూడా దశాబ్ద కాలంగా ట్యాప్ ఇన్స్పెక్టర్ లేకపోవడం గమనర్హం. లీకుల పనుల వ్యవహారం కారణంగా ఒక ఉద్యోగికి జీతానికి తోడు అదనంగా, ప్రతి నేల క్రమం తప్పకుండా నికా రంగా లక్షల రూపాయలు మున్సి పల్ ఖజానా నుండి వీరికి అందుతు న్నాయి. నీటి సరఫరా విషయం లో అక్రమ కనెక్షన్ ల విషయంలో ఇతని పై పలు ఆరోపణలు ఉన్న మునిసిపల్ ఉన్నతాధికారులకు తాయి లాలూ ఇచ్చి తన పబ్బాం గడుపుకుంటున్నడు , అధి కారులు ఎవరైనా సరే ఇతనిమాట వినాల్సిం దే లేనిపక్షంలో పట్టణ ప్రజలకు వానాకాలంలో క ూడా నీటి కష్టాలు తప్పవు...?

పురపాలక సంఘం పరిధిలోని విలిన గ్రామాల తో కలిపి 38 వార్డుల ఉన్నాయి ,వాటిలో 1,5 వార్డు లు గణపవరం గ్రామ పంచాయితీ పరిధిలోనివి కాగ 11వ వార్డు వచ్చి పట్టణ ప్రాంతంలో కొంత భాగం , మానుకొండ వారి పాలెం కలిపి ఒక వార్డు చేశారు, పసుమర్రు గ్రామ పంచాయితీ కి సంబంధించిన రెండు వార్డులు ఉన్నాయి.ఇక పోతే పట్టణ పరిధిలో ఉన్న 30 వార్డుల పరిధిలో మునిసిపల్ ఆదాయం హెచ్చిం చు కునేందుకు, ఆలోచన చేసిన పాలకులు అధికారులు అనాధికారికంగా పట్టణంలో సుమారు 12 నుంచి 13 వేల మంచినీటి కుళా యిలు ఉన్నట్లు గుర్తించి వాటిని రెగ్యులైజ్ చేస్తే మున్సిపల్ ఆదాయం పెరుగుతుందనీ ఆలో చించి , అధికారులు మున్సిపల్ చైర్మన్ రఫాని అనధి కార కుళాయి కనెక్షన్లు పునరుద్ధరణ చేయ ుటకు 5 వేల రూపాయలు రుసుము నిర్ణయించి

కౌన్సిల్ ఆమోదం కోసం పెట్టడంతో దీనిపై టిడిపి వైసీపీ సభ్యులు అక్రమ కుళాయిల క్రమ బద్ధికరణ నిర్ణయం మంచిదే కాని 5వేలు రుసుము కరెట్టు కాదని వైసీపీ సభ్యులు అభ్యంతరం తెలిపారు,టీడీపి సభ్యులు ఏమో అక్రమ కనెక్షన్లు గుర్తించారు కాబట్టి వాటిని నామినల్ గా ఫీజులు తీసుకొని క్రమబద్ధీకరణ చేయాలని సూచించారు,

ఇదే సమయంలో టిడిపి నాయకులు మాట్లాడుతూ మున్సిపాలిటీ అనుమతి లేకుండా ప్రస్తుతం కూడా పెద్ద ఎత్తున నూతన అక్రమ క నెక్షన్లను ఇస్తున్నారని దీంట్లో మున్సిపాలిటీలో సంబంధిత సెక్షన్ లో పనిచేస్తున్న వాళ్లే క్రియాశీలక పాత్ర పోషిస్తున్నారని వారే అక్రమ క నెక్షన్ లు ఇచ్చి మున్సిపల్ ఆదాయానికి గండి కొడుతున్నారని ఈ విషయం మొత్తం మీకు తెలియకుండానే జరుగుతుందా అని సూటిగా ప్రశ్నిం చారు.

ఉభయ అధికార ప్రతిపక్ష సభ్యులు కొన్ని సూచనలు చేసి అనాధికారిక కుళాయిల క్రమబద్ధీకరణకు ఆమోదం తెలిపి నెలలు గడుస్తున్న అటు అధికారులు పాలకులు అక్రమ క నెక్షన్లు క్రమ బద్ధీకరణ చర్య లు చేపట్టకపోవ డంతో అటు అధికార ప్రతిపక్ష కౌన్సిల్ సభ్యులు ప ట్టణ ప్రజల్లో అనుమానాలు వ్యక్తం చేస్తు న్నారు ప్రస్తుతం జరుగుతున్న పరిణామాలు చూసి ఆశ్చర్యం వ్యక్తం చేసి గతంలో అక్రమ కనెక్షన్ పొందాలనుకునేవారు అర్ధరాత్రి సమయంలో దొంగతనంగా గుంతలు తీసి కనెక్షన్ ఇచ్చుకొని తెల్లవారేసరికి గుంతలు పూడ్చి పెట్టడం చేస్తూ ఉండే వారని ఎవరైనా అడిగితే రిపేరు చేశామని మున్సిపాలిటీ వారి పేర్లు చెప్పి తమ పని కానిచ్చే వారని , ఇప్పుడు అసలు పట్ట పగలు రోడ్లు ను ఇష్టం వచ్చినట్లుగా గోతులు తీసి అక్రమ కుళాయి కనెక్షన్ పొంది మున్సిపల్ ఆదాయాన్ని గండి కొడుతున్నారని ప్రస్తుత కౌన్సిల్ సభ్యులే నోరెళ్ళెడుతున్నారు, అడ్డుకోవాల్సిన వారేవత్తాసు పలుకుతున్నారనిపట్టణ ప్రజలు విమర్శలు గుప్పిస్తున్నారు, ఇటీవల కాలంలో పట్టణంలో విచ్చల విడిగా పెరిగిన ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు టిస్టాల్స్ వారి వ్యాపార అవసరాల కోసంపెద్ద ఎత్తున మునిసిపల్ కుళాయిలు పొందటం గమనర్హం. అవి సక్రమ పద్ధతిలో కనెక్షన్ పొందారా అక్రమ పద్ధతిలో కనెక్షన్ పొందారా అనేది అధికారుల సమాధానం చెప్పవలసి ఉంది ఏది ఏమైనా పట్టణ ప్రజలకు నీటి సరఫరాకు కోట్ల లో ఖర్చు అవుతుందనీ,మున్సిపల్ ఖజానాకు చేరవలసి ఆదాయం ఇటువంటి అక్రమ మార్కుల వల్ల గండి పడుతుందని ఇప్పటికైనా అధికారులు పాలకులు చిత్తశుద్ధితో అక్రమ కుళాయిల క్రమబద్ధీకరణ కు యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని అదేవిధంగా ట్యాప్ ఇన్స్పెక్టర్ ను నియమిస్తే పట్టణంలో మంచినీటి సరఫరా సక్రమంగా జరుగుతుందని పుర ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు

టీడీపీలో పలువురి చేరిక



పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న జూలకంటి బ్రహ్మారెడ్డి

మాచర్ల నవంబర్19(ప్రభన్యూస్): పట్టణానికి చెందిన పలువురు వైసిపి నాయకులు, కార్యకర్తలు టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ జూలకంటి బ్రహ్మారెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం తెలుగుదేశం పార్టీలోకి చేరారు. జూలకంటి బ్రహ్మారెడ్డి వారికి పార్టీ కండువాకప్పి సాధరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా బ్రహ్మారెడ్డి మాట్లాడుతూ తన మీద నమ్మకంతో పార్టీలోకి చేరే ప్రతి కార్యకర్తకు తానెప్పుడూ అండగా ఉంటానన్నారు. ముఖ్యంగా యువత పార్టీ కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొనాలని సూచించారు. రానున్న ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ప్రతి కార్యకర్త పార్టీ విజయానికి కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు కొమెర దుర్గారావు, ఎస్టీ సెల్ అధ్యక్షుడు వజ్రం నాయక్, గుండాల శ్రీనివాస్ యాదవ్, బాబుఖాన్, అన్వర్ భాష, సాతులూరి కుమార్ పలువురున్నారు.

మహిళలు అన్ని రంగాల్లో ముందంజ



మహిళను సత్కరిస్తున్న దృశ్యం

తెనాలిటౌన్, నవంబర్19 ప్రభ న్యూస్: స్థానిక నెహ్రు రోడ్డులోని ప్రథమ శ్రేణి శాఖ గ్రంథా ల యంలో ఆది వారం గ్రంథాల యం వారో త్స వాలు కొనసాగాయి. దిశ చట్టం, మహిళా సాధికా రికత అనే అంశంపై డాక్టర్ తానేటి పల్లవి మాట్లాడుతూ మహిళలు అన్ని రంగా ల్లోనూ ముందంజలో ఉన్నారన్నారు. మహిళలు తమ రక్షణ కొరకు దిశ చట్టం అంత గానో ఉపయోగకరంగా ఉందన్నారు. అనంతరం విద్యార్థులకు వ్యాసర చన, వకృత్వ , క్విజ్ పోటీలు వెలగ సుభాష్ చంద్రబోస్, యర్రంశెట్టి హనుమం తరావు పర్యవేక్షణలో నిర్వహించారు. సోమవారం గ్రంథా లయ వారోత్సవాల ముగింపు సభలో విజేతలకు బహుమతులు అందచేయనున్నారు.

ఉద్యమాల ద్వారానే సమస్యల పరిష్కారం



ర్యాలీలో పాల్గొన్న ఉపాధ్యాయులు

పొన్నూరు, నవంబర్ 19 ప్రభ న్యూస్: ఉపాధ్యాయుని విస్మరించిన ఏ ప్రభుత్వం మనుగడ సాగలేదని యుటిఎఫ్ రాష్ట్ర పూర్వ అధ్యక్షులు కే జోజయ్య తెలిపారు. ఆదివారం స్థానిక జై మార్కండేషన్ హాల్ నందు జరిగిన ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ గుంటూరు జిల్లా నూతన కౌన్సిల్ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. నేటి ప్రభుత్వం ఉపాధ్యాయుల పైన నియంత పోకడ సాగిస్తుందని, గట్టిగా బుద్ధి చెప్పే రోజులు త్వరలోనే ఉన్నాయని తెలిపారు.50 ఏళ్ల యూటీ ఎఫ్ ప్రయాణంలో అనేక హక్కులు సాధించుకోవడం జరిగిందని పేర్కొన్నారు.ఆటోమేటిక్ అడ్వాన్స్ మెంట్ స్కీం, అప్రెంటీస్ రద్దు వంటి చారిత్రాత్మక విజయాల పోరాటం ద్వారానే సాధించుకున్నామని గుర్తు చేశారు. ఉద్యమాలు అణచాలని చూసినా అది తాత్కాలికమేనని అన్నారు .

అన్యాయం పరాకాష్ట కు చేరిన రోజున ఉద్యమం తో పాలకులు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని ఈ సందర్భంగా ఆయన పేర్కొ న్నారు. తదుపరి కౌన్సిల్ సమావేశాలు ఉదయం పతాక ఆవిష్కరణతో ప్రారంభ మయ్యాయి. రాష్ట్ర సహాధ్యక్షురాలు ఏఎన్ కుసుమకుమారి ఎస్ టి ఎఫ్ ఐ జెండాను ఆవిష్కరించగా, యూట్యూబ్ జెండాను సీనియర్ నాయకులు మోహన్ రావు ఆవిష్క రించారు. యుటిఎఫ్ నాయకులు పట్టణంలో భారీ ర్యాలీ చేపట్టారు. స్థానిక జెఎమ్ఆర్ ఫంక్షన్ హాల్ వద్ద నుండి స్థానిక ఐలాండ్ సెంటర్ వరకు ర్యాలీ చేపట్టారు.

ఓటరు లిస్టులపై జాగ్రత్తలు పాటించాలి : సత్యనారాయణ



సమావేశంలో మాట్లాడుతున్న మండల పార్టీ అధ్యక్షుడు సత్యనారాయణ

నాదెండ్ల నవంబర్ 19 ప్రభాన్యూస్: చిలకలూరిపే ట నియోజకవర్గం నాదెండ్ల మండలం నాదెండ్ల తెలుగుదేశం పార్టీ ఆఫీసు నందు సాయంత్రం నాదెండ్ల మండలం తెలుగుదేశం పార్టీ సర్వసభ్య సమావేశం మండల అధ్యక్షులు బండారుపల్లి సత్యనారాయణ వారి అధ్యక్షతన జరిగింది. కార్యక్రమంలో నాదెండ్ల మండలంలోని గ్రామాల నాయకులు పాల్గొనడం జరిగింది ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు మాజీ జి డి సి సి బ్యాంక్ అధ్యక్షులు నలమోతు హరిబాబు మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రతి ఒక్క నాయకులు కొత్త ఓట్లు చేర్పులు తీసివేతలపై జాగ్రత్తగా ఉండాలని అధికార పార్టీ దొంగ ఓట్లు చెర్పించే కార్యక్రమం చేస్తుంది కాబట్టి ప్రతి ఒక్క నాయకుడు జాగ్రత్తగా ఓటర్ లిస్టును పరిశీలించి ఏ విధమైన దొంగ ఓట్లు ఉన్నా వెంటనే ఫార్మ్ సెవెన్ లో పెట్టి సంబంధిత ఇ ఓ్షని అడగవలసిందిగా తెలిపారు. మండల అధ్యక్షులు బండారుపల్లి సత్యనారాయణ గారు మాట్లాడుతూ బాబు షిరిడి భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం ఆన్లైన్ నమోదు నియోజకవర్గంలో మన మండలం ముందంజలో ఉండాలని ప్రతి ఒక్కరు ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్లి విజయవంతం చేయవలసిందిగా కోరారు అలానే ఓటర్ లిస్ట్ ప్రతి ఒక్కరు తరువుగా చెక్ చేస్తూ ఏ రోజుకు ఆ రోజు వచ్చిన ఓట్లపై పరిశీలన పూర్తి చేసి పార్టీ ఆఫీసుకి తెలియజేయవలసిందిగా కోరారు.

ఆత్మవిశ్వాసం, సమష్టికృషితోనే విజయం



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కిలారి రోశయ్య

పొన్నూరు నవంబర్ 19 ప్రభ న్యూస్: ఉద్యోగుల ఆత్మవిశ్వాసం, సమిష్టి కృషితోనే విజయం సాధ్యమవుతుందని పొన్నూరు ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య అన్నారు. పట్టణంలోని తెలగ పాలెం రామ మందిరం లోని కళ్యాణ మండపంలో ఆదివారం కాపు ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్తీక వన సమారాధన సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సభకు కాపు ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు చందు వెంకటేశ్వరరావు అధ్యక్షత వహించారు. సభలో ఎమ్మెల్యే రోశయ్య మాట్లాడుతూ ఒక్క అడుగు ముందుకు వేయటం ద్వారానే అనుకున్నది సాధిస్తారు అన్నారు. ప్రయత్నాలు చేయకుండా కూర్చుని చేయాలంటే మంచి ఫలితాలు రావడం అసాధ్యమన్నారు. ఉద్యోగులు ఐక్యతగా ఉంటూ సంక్షేమం కోసం పాటుపడాలన్నారు. సభలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న తులసి సీడ్స్ అధినేత తులసి రామచంద్ర ప్రభు మాట్లాడుతూ ఉద్యోగులు సమాజానికి మార్గదర్శకంగా నిలవాలని, సమాజాభివృద్ధికి విశేష కృషి చేయాలన్నారు. పొన్నూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కాపు వర్గీయులు ఐక్యంగా ముందుకు పోవాలన్నారు. విద్యా ద్వారానే పేదరికంను పారద్రోల వచ్చన్నారు. కాపు ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు చందు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ సమాజంలో కులాల అభివృద్ధి ఐక్యత ద్వారానే సాధ్యమవుతుందన్నారు. ఆవేశాన్ని పక్కనపెట్టి ఆలోచన పెంపొందించుకొని కులాన్ని ఉన్నత స్థితికి తీసుకురావడానికి ప్రతి ఒక్కరు తమ వంతు సహకారం అందించాలన్నారు. అనంతరం ఎమ్మెల్యే రోశయ్య అన్న సమారాధన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన కాపు ఉద్యోగుల కు కార్తీక మాసం శుభాకాంక్షలు తెలియజేశారు. సభకు వల్లంశెట్టి శ్రీధర్ స్వాగతం పలుకుగా, నాగమల్లేశ్వరరావు వందన సమర్పణ చేశారు. ఈ సభలో కాపు నాయకులు ఉగ్గిరాల సీతారామయ్య, వేజెండ్ల పిఎసిఎస్ సొసైటీ అధ్యక్షుడు చందు సాంబశివరావు,ఏపీ కాపు ఉద్యోగుల గౌరవ అధ్యక్షులు సిహెచ్ శ్రీనివాసరావు, పొన్నూరు ఫైర్ స్టేషన్ ఆఫీసర్ కొండపల్లి ప్రసాదరావు, కాపు ఉద్యోగుల సంక్షేమ సంఘం సభ్యులు, కాపు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నిరుపయోగంగా డంపింగ్ యార్డు : సత్యనారాయణ


డంపింగ్‌యార్డును పరిశీలిస్తున్న మండల పార్టీ అధ్యక్షుడు, తదితరులు

నాదెండ్ల నవంబర్ 19 ప్రభాన్యూస్: కూల్చడం తప్ప అభివృద్ధి చేయటం చేతగాని ఈ జగన్ ప్రభుత్వ పనితీరుకి సాతులూరు గ్రామం లో అసంపూర్తిగా ఉన్న డంపింగ్ యార్డ్ ఉదాహరణ-డంపిగ్ యార్డ్ వినియోగించుకోవడం కూడా ప్రభుత్వానికి చేతకాదు- చిలకలూరిపేట టీడీపీ నేతల మండిపాటు- మాజీ మంత్రి రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు ప్రత్తిపాటి పుల్లారావు గారి ఆదేశాలమేరకు నాదెండ్ల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బండారుపల్లి సత్యనారా యణ మండలం లోని సాతులూరు గ్రామములో నిధులతో ఏర్పాటైన డంపింగ్ యార్డ్‌ను పరిశీలించిటం జరిగింది. గత తెదేపా ప్రభుత్వం పచ్చదనం పరిశుభ్రత లో భాగంగా చెత్త నుంచి సంపద సృష్టించాలనే ఉద్దేశంతో ప్రతి గ్రామాల్లో డంపింగ్ యార్డ్ లు ఏర్పాటు చేయటం జరిగింది అని ఈ కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ గత తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ హయాంలో అప్పటి మంత్రి గా ఉన్న శ్రీ ప్రత్తిపాటి పుల్లారావు గారు ప్రజల అవసరాల కోసం డపింగ్ యార్డ్ ను 5 లక్షలు మంజూరు చేయటం జరిగింది, ఈ డపింగ్ యార్డ్ నిర్మాణ జరుగుతున్న సమయంలో ఎన్నికలు రావటం ప్రభుత్వం మారడం జరిగింది. అప్పటి వర్క్ చేసిన వారికి 2 లక్షలు మాత్రమే మంజూరు అవ్వటం ప్ర భుత్వం మారిన తర్వాత చేసిన పనులు లకు నిధులు మంజూరు చేయకపోవటం తో పనులు నిలిచిపోవడం జరిగింది,మధ్యలోనే ఆగిపోయిన డంపింగ్ యార్డ్ ప ునర్నిర్మాణం చేపట్టాలని పలువార్లు అధికారుల దృష్టికి తీసుకువెళ్లగా పట్టించుకోకుండా వాటి నిధులను నిర్వీర్యం చేయటం జరిగింది, సెల్ఫి ఛాలెంజ్ ద్వార ప్ర భుత్వంనికి ఛాలెంజ్ చేశారు. గత 4 సవత్సరల నుండి గ్రామము లోనీ చెత్తను ఎక్కడ డంప్ చేయాలో స్థలం కేటాయించకపోవడంతో చెత్త రోడ్ల పైన ఎక్కడ పడితే అక్కడ డంప్ చేయటం వలన గ్రామానికి వస్తున్న వారికి చేతతో స్వాగతం పలుకుతున్న గ్రామస్థులు, ఇలా ఉండటం ద్వారా దోమలు ప్రభలి గ్రామస్తులు అనారోగ్య పాలవడం జరుగుతుంది. ఉన్నవి కూల్చడం తప్ప ఈ ప్ర భుత్వానికి కొత్తగా నిర్మించడం తెలియదని ప్రజల అవసరాలు కూడా గుర్తించ లేకపోతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

పలు దేవాలయాల్లో శివయ్యకు ప్రత్యేక పూజలు



ప్రత్యేక అలంకరణలో అమ్మవారు, కీర్తనలు ఆలపిస్తున్న భక్తబృందం

నాదెండ్ల నవంబర్19 ప్రభాన్యూస్: కార్తీక మాసం సందర్భంగా మండలంలోని పలు గ్రామాల్లో ఆదివారం శివాలయాల్లో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి . 24 గంటలు ఏకా హోమం నిర్వహించారు. సాతులూరు గ్రామదేవతల దేవాలయంలో ముందుగా అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి గ్రామస్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు ఉదయం ఏడు గంటలకు గ్రామానికి చెందిన ప్రసన్నాంజనేయ స్వామి భజన భక్త బృందం వారు ఏకా హోమం కార్యక్రమం ప్రారంభించారు. సోమవారం ఉదయం ఏడు గంటల వరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు అనంతరం కార్యక్రమానికి మంగళహారతి ఇచ్చి అమ్మవారికి పొంగల్ పొంగించి నైవేద్యం సమర్పించనున్నారు. అన్ని దేవాలయాల్లో సోమవారం పొంగల్ పొంగించి స్వామివారికి నైవేద్యం సమర్పించనున్నారు. ఈ సందర్భంగా దేవాలయాలను రంగురంగు విద్యుత్ దీపాలతో అలంకరించారు.

సామూహిక నిరాహార దీక్ష విజయవంతం చేయండి

ప్రత్తిపాడు, నవంబర్ 19 (ప్రభ న్యూస్): సిపిఐ నియోజకవర్గ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి రామశెట్టి అదేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్రంలో కరువు సహాయక చర్యలు చేపట్టాలని -కృష్ణా జలాల పున:పంపిణీతో రాష్ట్ర నీటి హక్కులకు కేంద్రం చేస్తున్న కుట్రలకు నిరసనగా ఈరోజు నుంచి రెండు రోజులు పాటు సిపిఐ ఆధ్వర్యంలో విజయవాడ ధర్నా చౌక్ వద్ద 30 గంటల సామూహిక నిరసన దీక్షలో రైతులు,ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలకు కనువిప్పు కలిగేలా చేయాలని రామశెట్టి పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో నియోజకవర్గ సహాయ కార్యదర్శి సోమేపల్లి వీరాంజనేయులు చౌదరి,మండల కార్యదర్శి మామిడి అంకమ్మ రావు, ఏఐటీయూసీ మండల కార్యదర్శి సిద్ది రవి తదితరులు పాల్గొన్నారు.

ఇసుక లారీ పట్టివేత

మంగళగిరి క్రైమ్, నవంబర్ 19(ప్రభ న్యూస్): అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తున్న లారీని పట్టుకుని కేసు నమోదు చేసినట్లు పోలీసులు ఆదివారం తెలిపారు. తుళ్లూరు మండలం వెంకటపాలెం ఇసుక రీచ్ నుంచి మంగళగిరి కి ఇసుకను అక్రమంగా తరలిస్తున్న లారీని మార్గ మధ్యలోని యర్రబాలెం చెరువు కట్ట వద్ద ఎస్ ఈ బీ అధికారులు పట్టుకుని విచారించారు. ఇసుక తరలింపునకు ఎలాంటి అను మతి పత్రాలు లేవని గుర్తించి లారీని సీజ్ చేసి డ్రైవర్ ను పోలీసులకు అప్పగించగా ఎస్ఐ క్రాంతి కిరణ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

టీడీపీ నుంచి వైసీపీలోకి వలసలు


పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు

శావల్యాపురం, నవంబర్ 19 (ప్రభన్యూస్) : సీఎం జగన్మోహన్ రెడ్డి అందిస్తున్న సంక్షేమ పథకాలు ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు చేస్తున్న అభివృద్ధికి ముగ్ధులై టీడీపీని వీడి వైసీపీ గూటికి చేరుతున్నట్లు ప్రకటించారు. మండలంలోని శానంపూడి గ్రామం నుంచి సర్పంచ్ మొనపాటి శ్రీనివాసరావు, వైస్ ఎంపీపీ చెన్నంశెట్టి రంగారావు ఆధ్వర్యంలో సుమారు 20 కుటుబాలు టీడీపీ పార్టీని వీడి ఆదివారం వైసీపీలో చేరారు. నరసరావుపేటలోని ఎమ్మెల్యే నివాసంలో వారికి కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం అమలు చేస్తున్న అనేక సంక్షేమ పథకాలకు ఆకర్షితులై టీడీపీని వీడి వైఎస్సార్ సీపీలో చేరడం శుభపరిణామం అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందుతున్నాయన్నారు. ఈకార్యక్రమంలో ఈపూరు మార్కెట్ యార్డు చైర్మన్ చుండూరి వెంకటేశ్వర్లు, ఎంపీపీ ముండ్లమూరి సుహాసిని అనిల్ కుమార్, మండల పార్టీ అధ్యక్షులు భీమని అంకారావు, తదితర మండల నాయకులు పాల్గొన్నారు.

వ్యర్థాల నిర్వహణపై అవగాహన



ర్యాలీలో పాల్గొన్న ఎన్‌సీసీ విద్యార్థులు

తెనాలిటౌన్, నవంబర్19 ప్రభన్యూస్: వ్యర్థాలను డస్ట్ బిన్ లలోనే వేయాలని ఎన్ సి సి విద్యార్థుల ఆదివారం పట్టణంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. మున్సిపల్ బాయ్స్ హైస్కూల్, అంబెడ్కర్ కళాశాల ఎన్ సి సి విద్యార్థులు పునీత్ సాగర్ అభియాన్ దినోత్సవంలో భాగంగా డస్ట్ బిన్ రూపంలో అలంకరించుకుని వ్యర్థాలను వాటిలోని వేయాలని ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సంధర్భంగా ఎన్ సి సి అధికారులు సామ్య నాయక్, పరిశా సర్దార్ లు మాట్లాడుతూ ప్లాస్టిక్ ఇతర వ్యర్థాలు కాల్వలు, నదులు, సముద్రాలు వంటి వాటిల్లో పేరుకుపోయి నీరు కలుషితం అవుతాయన్నారు. నీటి వనరులు శుభ్రంగా ఉంచేందుకు అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమం చేపట్టినట్లు చెప్పారు. అంబేద్కర్ కళాశాల కరస్పాండెంట్ మేరీ గ్రేస్ మాట్లాడుతూ స్వచ్ఛ భారత్ లో భాగంగా ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సుధీర్, ఎన్ సి సి అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

బాలలకు సామాజిక భద్రత పొందే హక్కు ఉంది

నరసరావుపేట, నవంబర్ 19 (ప్రభ న్యూస్): బాలలకు సామాజిక భద్రత పొందే హక్కు ఉందని ఏపీ బాలల హక్కుల పరిరక్షణ సమితి సభ్యురాలు పద్మావతి తెలిపారు. నరసరావుపేట పట్టణంలోని ఆంధ్రప్రదేశ్ సోషల్ వెల్ఫేర్ బాలికల వసతి గృహంలో ఆదివారం సత్తెనపల్లికి చెందిన హెల్ప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బాలల హక్కుల వారోత్సవాల కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా పద్మావతి మాట్లాడుతూ బాలలు సామాజిక భద్రత పొందే హక్కు ఉందని, బాలల హక్కులను పరిరక్షించడం అందరి బాధ్యత అన్నారు. సమాజంలో అందరిలాగే చిన్నారులకు కొన్ని హక్కులు ఉన్నాయన్నారు. ఆ హక్కుల ఉద్దేశ్యం అభివృద్ధి, రక్షణ అన్నారు. దేశ భవిష్యత్తు బాల ల స్థితిగతులపై ఆధారపడి ఉంటుందని, బాలలు దేశ సంపద అని, బాలల హక్కుల్లో రక్షణ పొందే హక్కు కూడా ఉందని, ఆడపిల్లలు తమను తాము కాపాడుకోవడంతో పాటు తోటి వారిని కూడా రక్షించుకొనేలా ఆత్మ విశ్వాసం కల్పించాలన్నారు. అనంతరం అమ్మ, నాన్న లేని 22 మంది అనాథ పిల్లలకు నాని స్టిక్కరింగ్ పాయింట్, రావెల దేవకర్ణ, తెలప్రోలు చంద్రశేఖరరైావు, కుంచాల మురళి, ఏల్చూరి అమ్మ ఛారిటబుల్ ట్రస్ట్ దాతల సహకారంతో చలికోట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ అధికారి సంతోష్‌కుమార్, హెల్ప్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కంచర్ల బుల్లిబాబు, నాదెండ్ల సీడీపీఓ శాంతకుమారి, సుధాకర్ సురేష్, హాస్టల్ వార్డెన్ విజయలక్ష్మి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

దేశాభివృద్ధిలో మహిళలే కీలకం



మాట్లాడుతున్న గిరిజన సంక్షేమ శాఖ అధికారిణి వరలక్ష్మి

గిరిజన సంక్షేమ శాఖ అధికారిణి వరలక్ష్మి లోతేటి

నరసరావుపేట, నవంబర్ 19 (ప్రభ న్యూస్): దేశాభివృద్ధిలో మహిళలపాత్రే కీలకమని పలువురు మహిళలు అభిప్రాయపడ్డారు. 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా 6వ రోజు స్థానిక శాఖా గ్రంథాలయంలో దిశా చట్టం, మహిళా సాధికారతపై అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆత్మీయ అతిథులుగా పల్నాడు జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అధికారిణి దీప్తి, జిల్లా గనుల, భూగర్భ శాఖాధికారిణి వాసికార్ల నాగిని, గిరిజన సంక్షేమ శాఖ అధికారిణి లోతేటి వరలక్ష్మి పాల్గొన్నారు. ముందుగా వారు మహిళా దినోత్సవం సందర్భంగా మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం లోతేటి వరలక్ష్మి మాట్లాడుతూ శ్రీమతి ఇందిరా గాంధీ గారు దేశ రాజకీయాల్లో ఉన్నత పదవులు అధిరోహించారని, ఆమె 1966 జనవరి 24న మొదటిసారిగా ప్రధానమంత్రిగా బాధ్యతలు స్వీకరించి దేశ మొట్టమొదటి మహిళా ప్రధానిగా చరిత్ర సృష్టించారని, మొత్తం నాలుగు పర్యాయాలు ఈ దేశానికి ప్రధాన మంత్రిగా సేవలందించారని అన్నారు. నేటి వరకు కూడా ఏ మహిళా ఆ స్థానాన్ని చేరుకోలేకపోయారన్నారు. మనం కూడా అటువంటి వారిని స్ఫూర్తిగా తీసుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని విద్యార్థులకు సూచించారు. వాసికార్ల నాగని మాట్లాడుతూ దేశంలో రోజు రోజుకు మహిళలపై అత్యాచారాలు, అవాంఛనీయ ఘటనలు పెరిగి పోవడం బాధాకరమన్నారు. దానిని అరికట్టడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనేక కార్యక్రమాలు చేపడుతున్నారని అన్నారు. మన రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిగారు కూడా మహిళల భద్రతకు పెద్దపీట వేస్తూ ప్రత్యేకంగా మహిళల కొరకు దిశ చట్టాన్ని అమలులోకి తీసుకొచ్చారని అన్నారు. నేటి సమాజంలో ప్రతివారి దగ్గర మొబైల్ ఫోన్ ఉంటుందని, అందులో యాప్ ఇన్‌స్టాల్ చేసి వాడుకోవడం సులభమన్నారు. ఆపదలో భయపడకుండా ధైర్యంగా తెలివితో ప్రవర్తించాలన్నారు. అనంతరం దీప్తి మాట్లాడుతూ ఈ రోజు ఇందిరాగాంధీగారితో పాటు ఝాన్సీ లక్ష్మి జయంతి కూడా ఉన్నదన్నారు. ఆమె దత్తపుత్రుడితో రాజ్యపాలన ప్రారంభించాలనుకున్నప్పుడు డల్హౌసీ కుతంత్రానికి తెరదీశాడన్నారు. ఝాన్సీ కోటను స్వాధీనం చేసుకుంటే వారిని ఎదిరించడానికి వితంతువుగా, పసిబిడ్డతోనే పోరాటం సాగించి ఎదుటివారిని హడలెత్తించిందన్నారు. ప్రతి ఒక్క స్త్రీ ఆపద సమయంలో ఝాన్సీ లక్ష్మీబాయిలా పోరాడాలన్నారు. అనంతరం గ్రంథాలయ అధికారిణి యడ్లపాటి రాధ అధ్యక్షతన రంగోలీ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో పట్టణ నలుమూలలనుండి వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. యడ్లపాటి రాధ మాట్లాడుతూ 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ఈ నెల 14వ తేదీ నుండి 19వరకు జరిగాయని, పోటీల్లో విజేతలైన విద్యార్థులకు 20వ తేదీ సోమవారం వారోత్సవాల ముగింపు సభలో బహుమతి ప్రదానోత్సవం ఉంటుందని, విద్యార్థులందరూ తప్పక హాజరు కావాలని కోరారు.

పేద ప్రజల ఆరాధ్య దైవం ఇందిరమ్మ: కాంగ్రెస్



ఇందిరాగాంధీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

చిలకలూరిపేట టౌన్ నవంబర్ 19 ప్రభ న్యూస్ : గరీబీ హటావో నినాదంతో దేశం నుండి పేదరికాన్ని పారద్రోలాలని ఇందిరా గాంధీ కంకణం ధరిస్తే నేటి పాలకులు పేదరికాన్ని జయించలేక పేదలను పారద్రోలాలని చూస్తున్నారని నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఎం రాధాకృష్ణ అన్నారు. మాజీ ప్రధాని ఇందిరా గాంధీ జయంతిని కాంగ్రెస్ కార్యాలయంలో యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు మద్దుమాల ప్రసన్నాంజనేయులు అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా రాధాకృష్ణ మాట్లాడుతూ దేశంలో ఆహారము దొరక అలమటిస్తున్న పేద ప్రజలకు పట్టెడన్నం పెట్టాలి, అన్న ధాన్యాలు పండించే అన్నదాతలను ఆదుకోవాలనే లక్ష్యంతో హరిత విప్లవ సాధనకు కృషి చేశారని తద్వారా భారతదేశం ధాన్యాదారంగా మారిందని అన్నారు. బ్యాంకులను జాతీయం చేయడం ద్వారా రైతు రైతు కూలీల పరపతి సౌకర్యాన్ని పెంపొందించిన ఘనత ఇందిరా గాంధీ కే దక్కుతుందని అన్నారు కార్యక్రమ ప్రారంభంలో ఇందిరా గాంధీ చిత్రపటానికి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎం ప్రసన్న నాదెండ్ల మండల కాంగ్రెస్ అధ్యక్షుడు షేక్ బాజీ పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు షేక్ కరిమూన్ మహిళా కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు ఎలికా శివపార్వతి పూలమాలలు వేసి ఘనంగా జయంతి జేజేలు పలికారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు చేరెడ్డి శ్రీరాం రెడ్డి, జిల్లా కాంగ్రెస్ సంచారజాతుల విభాగం అధ్యక్షుడు నటరాజ్ వెంకటేష్ తేవర్, మైనారిటీ సెల్ అధ్యక్షులు షేక్ నస్రుద్దీన్, కాంగ్రెస్ పార్టీ బీసీపీ భాగం నాయకులు కోవూరు రాజా పెదలంక వెంకటేశ్వర్లు, యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు అన్నపురెడ్డి ఈశ్వర్ ప్రధాన కార్యదర్శి కారుచోల స్వప్న కుమార్, చిలకా నాగరాజు జొన్నల రాజశేఖర్ రెడ్డి షేక్ సుభాని, , మహిళా కాంగ్రెస్ నాయకులు ఆర్. లక్ష్మి,, సి హెచ్ పద్మజ, దీప్తి, మైనారిటీ నాయకులు షేక్ మహమ్మద్ రఫీ, చిట్టాపురం బుడే, షేక్ బాజీ, సి . హెచ్. హనుమంతరావు, ఎన్ ఏసుదాసు, మిరియాల వెంకటరత్నం, సుంకర హరిబాబు,దాసరి శ్యాంబాబు, రాష్ట్రస్థాయి పౌరాణిక రంగస్థల కళాకారులు ఆర్ వి సుబ్బారావు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

సామాన్యులకు ప్రశ్నించే హక్కు ఉంది..



సమావేశంలో పాల్గొన్న నాయకులు

తెనాలిటౌన్, నవంబర్19 ప్రభన్యూస్‌: స్థానిక తెనాలి దేవి చౌక్ వద్దనున్న ప్రజా పరిరక్షణ ఐక్యవేదిక కార్యాలయంలో సౌమ్య పరిరక్షణ ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు ఆర్ శివకృష్ణ అధ్యక్షతన జిల్లాస్థాయి రౌండ్ టేబుల్ సమావేశం ఆదివారం జరిగింది. హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ జిల్లా అధ్యక్షులు పల్నాటి నాగరాజు, సీపీఎం తెనాలి నియోజకవర్గ కార్యదర్శి కె బాబు ప్రసాద్, కె. మహేష్, ఆర్టీఐ రాష్ట్ర కార్యకర్త, విద్య రాష్ట్ర డిజిటల్ కార్యదర్శి, ప్రేమ్చంద్ రచయిత మోహన్ రావు కుమారుడు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో హ్యూమన్ హెడ్ కౌన్సిల్ జిల్లా అధ్యక్షులు నాగరాజు మాట్లాడుతూ ప్రజలు, సామాన్యుల హక్కుల రక్షణకై పోరాడుతుందని పేర్కొన్నారు. సామాన్య ప్రజలకు రాజ్యాంగంలో పొందుపరిచిన అధికారాలు ప్రయోజనాలు హక్కులు ఉన్నాయని వాటిని అడిగే హక్కు కల్పించేలా ప్రతి ఒక్క ప్రభుత్వ ఉద్యోగి, ప్రభుత్వాలు ,రాజకీయ పార్టీలు వారి స్వేచ్ఛకి హక్కుకి సహాయ సహకారాలు ఇవ్వాలని సూచించారు. ఎన్ని పార్టీలు మారినా ప్రభుత్వాలు గానీ రాజకీయ పార్టీలు గానీ భారత రాజ్యాంగం సామాన్య ప్రజలకి నివసించే హక్కు అడిగే హక్కు ఉందని వారికి న్యాయం చేసే విధంగా పోవాలని పేర్కొన్నారు. బాబు ప్రసాద్ మాట్లాడుతూ రాజ్యాంగం కల్పించిన హక్కులు సామాన్యులకి అందేలా చూడాలన్నారు. స్వాతంత్రం వచ్చి చాలా సంవత్సరాలు అవుతున్నప్పటికీ ఇంతవరకు సామాన్యుల జీవితాలు మారలేదని ప్రభుత్వాలు మారిన పథకాలు ఇచ్చిన వారి జీవితాలు కొరతగానే ఉన్నాయని సూచించారు. అలాగే ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక జిల్లా కోశాధికారి ఏడుకొండలు మాట్లాడుతూ తాడేపల్లి మండలం ఉండవల్లి లో జిల్లాస్థాయి మహాసభలో జరుగుతయని ప్రతి ఒక్కళ్ళు సమావేశానికి హాజరు అవ్వాలని కోరుకున్నారు. అలాగే సామాన్య ప్రజలకి ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక ఎప్పుడు సహాయ సహకారాలు అందిస్తుందని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు బ్రహ్మా రెడ్డి. తాడేపల్లి మండల అధ్యక్షుడు రామకృష్ణ శెట్టి. పల్లగంటి శ్రీనివాస్ తెనాలి మండలం నెంబర్. కే సాంబశివరావు గారు ఆర్టీఐ కార్యకర్త. అభ్యుదయ కవి వీరయ్య, పాల్ ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.



బీమా సొమ్ము అందజేస్తున్న సంగం డైరీ మేనేజర్ శ్రీనివాసరావు

సంగం డైరీ బీమా అందజేత

బెల్లంకొండ,నవంబర్ 19(ప్రభ న్యూస్): నాగిరెడ్డి పాలెం గ్రామానికి చెందిన షేక్ మస్తాన్ వలికి గంగిరెడ్డిపాలెం బిసి పాయింట్ సంఘం డైరీ మేనేజర్ శ్రీనివాసరావు ఇన్సూరెన్స్ చెక్కును ఆదివారం అందజేశారు. మస్తాన్ వలి భార్య మహబూబ్ ఇటీవల కాలంలో అనారోగ్యంతో మృతి చెందింది. ఆమె నాగిరెడ్డి పాలెం సంగం డైరీ పాల కేంద్రంలో సభ్యురాలుగా ఉండటంతో ఆమె భర్తకు రూ.60 వేల రూపాయల చెక్కును నాగిరెడ్డి పాలెం సంఘం డైరీ పాల కేంద్రం అధ్యక్షుడు సీతారామిరెడ్డి, రెంటపాళ్ళ బీసీ పాయింట్ సంఘం డైరీ మేనేజర్ గోపి, సూపర్వైజర్లు సుధీరు, సాయి ఆధ్వర్యంలో గ్రామస్తులు బూతుకూరి తిరుపతిరెడ్డి, గోవిందరెడ్డి , శ్రీహరి, కిచ్చా రెడ్డి , బద్దూరి వీరారెడ్డి సమక్షంలో అందజేశారు.



రోడ్డు మీద ఉన్న గుంతలు వద్ద నిరసన వ్యక్తం చేస్తున్న టీడీపీ, జనసేన నేతలు

రోడ్డు మీద గుంతలు కనబడటం లేదా..

గురజాల నవంబర్ 19(ప్రభ న్యూస్) : గురజాల పట్టణంలో స్థానిక యస్ బి ఐ సెంటర్లో తెలుగు దేశం పార్టీ నాయకులు, జనసేనికుల సంయుక్తంగా నడిరోడ్డుపై ధర్నా నిర్వహించి గుంతల ఆంధ్ర ప్రదేశ్ కి దారేది అంటూ, టిడిపి జనసేన నినాదాలతో హోరెత్తించారు ఈ సందర్భంగా జనసేన పార్టీ గురజాల నియోజకవర్గ సమన్వయకర్త కటికం అంకారావు మాట్లాడుతూ, సొంత చెల్లి షర్మిల ముఖ్యమంత్రి ఎవరైనా కావచ్చు దొంగ ముఖ్యమంత్రి కాకూడదు అనే, నినాదంతో అలా మాట్లాడుతున్నారంటే, రాష్ట్ర ప్రజలకు గమనించాలని కోరారు. తెలంగాణ కేసీఆర్ సింగల్ రోడ్డు ఉంటే ఆంధ్ర, డబుల్ రోడ్డు ఉంటే తెలంగాణ అనే వివాదాస్పతమైన వ్యాఖ్యలు చేసినప్పుడే ఆంధ్ర పరువు పోయిందని, ఆయన ఎద్దేవా చేశారు. రానున్న టిడిపి జనసేన సంయుక్త ప్రభుత్వంలో రాష్ట్ర వ్యాప్తంగా, అన్ని రహదారులను డెవలప్ చేస్తామని, ఆయన తెలిపారు. టిడిపి పట్టణ కన్వీనర్ అడపా శ్రీనివాసరావు మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా టిడిపి జనసేన పిలుపుమేరకు రోడ్లపై గుంతల కార్యక్రమం చేయడం జరిగిందని ఆయన అన్నారు. భవిష్యత్తులో యరపతినేని శ్రీనివాస్ గారిని భారీ మెజార్టీతో గెలిపించుకొని, నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తామని, ఆయన ధీమా వ్యక్తం చేశారు.. ఈ కార్యక్రమంలో జనసేనజిల్లా కార్యదర్శి బడిదల శ్రీనివాసరావు,మండల అధ్యక్షులు నరసింహారావు,18వ వార్డు కౌన్సిలర్ కళ్యాణ్ ప్రోగ్రాం కమిటీ సభ్యులు పసుమర్తి మణి,టిడిపి నాయకులు శరమాల హనుమంతరావు,పోటు నాగేశ్వరావు, అడపా మల్లయ్య,దావీదు నజీమున్ తో పాటుగా ఇరు పార్టీల కార్యకర్తలు పాల్గొన్నారు.



రికార్డులను పరిశీలిస్తున్న డిప్యూటీ డైరెక్టర్ అహ్మద్

గ్రంథాలయం ఆకస్మిక తనిఖీ

మేడికొండూరు నవంబర్ 19 ప్రభ న్యూస్: మేడికొండూరు గ్రంథాలయాన్ని ఆదివారం డిప్యూటీ డైరెక్టర్ అహ్మద్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ తనిఖీలలో పలు రికార్డులను పరిశీలించి తగు సూచనలు ఇచ్చారు.గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా ప్రారంభం నుంచి ఇప్పటివరకు విద్యార్థులకు వివిధ భాగాలలో నిర్వహించిన పోటీలా,సంస్కృతిక వివరాలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం గ్రంథాలయ వారోత్సవాల్లో పాల్గొని విద్యార్థులకు మెహిందీ పోటీలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రంథాలయ కార్యదర్శి ఝాన్సీ లక్ష్మి,గ్రంథాలయాధికారిని పి.సుధారాణి తదితరులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ

చిలకలూరిపేట టౌన్, నవంబర్ 19 ప్రభ న్యూస్ : నియోజకవర్గంలోని 27 మందికి ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన 27 లక్షల 88 వేల రూపాయలు విలువైన సి.యం. రిలీఫ్ ఫండ్ చెక్కులను స్థానిక పార్టీ కార్యాలయంలో అందచేసిన రాష్ట్ర వైద్య,ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజినీ. నేడు సీఎం రిలీఫ్ అండ్ చెక్కులు అందుకున్న వారిలో యడ్లపాడు గ్రామానికి చెందిన కారుచోళ శ్రీనివాస్ కి 5 లక్షల రూపాయలు,గణపవరంకి చెందిన నాగిశెట్టి శ్రీనివాస రావుకి రూ.1లక్ష 20 వేలు,చిలకలూరిపేట పట్టణానికి చెందిన దాసరి ప్రసాద్ కి రూ.1 లక్ష 50 వేలలు,



చెక్కులు పంపిణీ చేస్తున్న మంత్రి విడుదల రజిని

యడ్లపాడు మండలం కొండవీడు గ్రామానికి చెందిన షేక్ షహనాజ్ కి రూ.2 లక్షల 10 వేలు, యడ్లపాడు మండలం సొలస గ్రామానికి చెందిన బాపతు బాలకృష్ణ రెడ్డి కి 1 లక్ష 10 వేల రూపాయలను అందుకున్న వారిలో ఉన్నారు ఈ సందర్భంగా ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజని మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వంలో మొదటి ప్రాధాన్యత అందరికీ ఆరోగ్యం కాబట్టే ప్రతి ఒక్కరికి కార్పొరేట్ వైద్యం అందే విధంగా చర్యలు చేపడుతున్నామని కాబట్టి ఎవరు అధైర్య పడవలసిన అవసరం లేదని మీ అందరి ఆరోగ్యం మా జగనన్న బాధ్యత అని పేర్కొన్నారు.

ధూళిపాళ్లపై తప్పుడు కేసులు



మాట్లాడుతున్న కోవెలమూడి

గుంటూరు అర్బన్, నవంబర్19 (ప్రభ న్యూస్): మాజీ శాసనసభ్యుడు,సంగం డెయిరీ చైర్మన్ ధూళిపాళ్ల నరేంద్ర పై ఇష్టారాజ్యంగా తప్పుడు కేసులు పెట్టి అరెస్టు చేసి భయభ్రాంతులకు గురిచెయ్యాలని చూస్తున్నారని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి కోవెల మూడి రవీంద్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం సంగం డైరీ డైరెక్టర్ శ్రీనివాస్ ను ఇష్టానుసారం అరెస్టు చేయటం,ధూళిపాళ్ల నరేంద్ర పై హత్యాయత్నం కేసు పెట్టడాన్ని కోవెలమూడి రవీంద్ర ఖండించారు. ఈ సందర్భంగా ఆయన కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. సహకార రంగంలో నడుస్తున్న సంగం డైరీని దెబ్బతీసి గుజరాత్ కు చెందిన అమూల్ ని ఇక్కడ ఆంధ్రాలో అన్ని రంగాల్లో విస్తరింపజేసి అక్రమార్జనకి తెరలేపాలని చూస్తున్న ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి విధానాలను తీవ్రంగా ఖండిస్తున్నాం అన్నారు. కొన్ని దశాబ్దాలుగా సహకార రంగంలో గుంటూరు జిల్లా రైతాంగానికి యనలేని మేలు చేస్తూ,లాభాలు పంచిస్తున్న సంఘం డైఇరీని దెబ్బతియ్యాలని చూడటం దుర్మార్గమైన చర్యఅన్నారు.ఒక ఫ్యాక్షనిస్టు మనస్తత్వం కలిగిన వ్యక్తి ముఖ్యమంత్రిగా ఉంటే రాష్ట్రం ఏవిధంగా అల్లకల్లోలంలో ఉంటుందో, శాంతిభద్రతలు ఏవిధంగా అదుపు తప్పుతాయో దీనికి ఉదాహరణ అన్నారు.తెలుగుదేశం పార్టీ నేతల పై కేసులు పెట్టినంత మాత్రాన తెలుగుదేశం పార్టీని మనోధైర్యాన్ని మీరు దెబ్బ తియ్యలేరన్నారు.జగన్మోహన్ రెడ్డి జైలుకి పొయ్యోచ్చాడు కాబట్టి అందరూ జైలుకి పోవాలనే ఆకాంక్షతో ఈ ముఖ్యమంత్రి పని చేస్తావున్నాడని విమర్శించారు.

కరువు మండలాల ప్రకటన బూటకం

చిలకలూరిపేటరూరల్, నవంబర్ 19, (ప్రభ న్యూస్): రాష్ట్ర వ్యాప్తంగా 450 కరువు మండలాలు ఉంటే కేవలం 40 మండలాలను మాత్రమే కరువు మండలాలుగా వైసీపీ ప్రభుత్వం ప్రకటించడం బూటకమని సీపీఐ నాయకులు తాళ్లూరి బాబురావు, షేక్ సుభాని అన్నారు. వేలూరు గ్రామ సిపిఐ కార్యాలయంలో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ పల్నాడు, కోనసీమ ముఖ్యంగా రాయలసీమ ప్రాంతాల్లో భూములు ఎడారులుగా మారుతున్నవైనం వైసీపీ ప్రభుత్వానికి గానీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డికి గానీ కనిపించకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. కడప జిల్లాలో ఉన్న కరువు మండలాల్లో ఏ ఒక్క మండలాన్ని కూడా కరువు మండలంగా సీఎం జగన్మోహన్ రెడ్డి ప్రకటించలేదంటే ఈ రాష్ట్రంలో ఉన్న రైతులు, ప్రజలు పట్ల సీఎంకు ఉన్న చిత్తశుద్ధి ఏపాటిదో అర్ధమవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నెల 20, 21 తేదీలలో విజయవాడలో నిర్వహించే 30 గంటల నిరసన దీక్ష లో రైతులు పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు. అనంతరం గోడ పత్రాలను ఆవిష్కరించారు.

ఘనంగా బాలల దినోత్సవం

మంగళగిరి, నవంబర్ 19 ప్రభ న్యూస్: బాలల దినోత్సవం మంజీరా ఆవరణలో సందడిగా సాగింది. మంగళగిరి మంజీరా మోనార్క్ అపార్ట్‌మెంట్స్‌లో శనివారం రాత్రి చిల్డ్రన్స్ డే సెలబ్రేషన్స్-2023 నిర్వహించారు. మంజీరా మోనార్క్ సొసైటీ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలలో రన్నింగ్, స్కేటింగ్, రిలే రేస్, సేక్ రేస్, సైకిల్ రేస్ పోటీలు నిర్వహించారు. ఫ్యాషన్ షో, డ్యాన్స్, పాటలు, చిత్రలేఖనంలో పిల్లలు తమ ప్రతిభని ప్రదర్శించారు. వివిధ పోటీల్లో విజేతలకు మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్, ఏరీస్ ఆగ్రోస్, డెకథ్లాన్, ఐసీఐసీఐ బ్యాంకు, ఫిటా జిమ్, దేవిపవిత్ర జ్యూయలర్స్ వారు బహుమతులు, మెమెంటోలు, ప్రశంసాపత్రాలు అందజేశారు.

తమ వారికి భూముల కట్టబెడ్డం సరికాదు

చిలకలూరిపేట టౌన్ నవంబర్ 19 ప్రభ న్యూస్ : యడ్లపాడు మండల పరిధిలోని వంకాయలపాడు గ్రామపంచాయతీ బోయపాలెం గ్రామానికి చెందిన ముస్లిం మైనార్టీలు బీసీలు మొత్తం కలిపి 150 కుటుంబాలు గత 30 ఏళ్లుగా సాగు చేసుకుంటున్న ప్రభుత్వ భూమిలో ఫెన్సింగ్ ఏర్పాటు చేస్తూ ఉండటంతో ఆ 150 కుటుంబాలకు చెందిన మహిళలు వృద్ధులు పిల్లలతో కలిసి ఆ భూమి వద్దకు వెళ్లి హద్దు రాళ్లు వేసేందుకు పాతిన కర్రలను తొలగించి వారు సాగు చేసుకుంటున్నా భూములలో కూర్చొని మేము ఎప్పటినుంచో సాగు చేసుకుంటున్నా భూములను హద్దురాళ్ళు వేయడం పై ఆగ్రహం వ్యక్తం చేశారు, ఈ సందర్భంగా బాధితులు మాజీ మంత్రి ప్రతిపాటి పుల్లారావు కు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కామినేని సాయిబాబా కు మండలం జనసేన నాయకులకు సమాచారం ఇవ్వడంతో మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు ఆదేశాల మేరకు మండల అధ్యక్షుడు సాయిబాబా జనసేన నాయకులతో కలిసి బాధితులు వద్దకు వెళ్లి సంఘీభావం తెలియజేశారు. ఈ సందర్భంగా జనసేన నియోజకవర్గ సమన్వయకర్త తోట రాజా రమేష్ మాట్లాడుతూ వంకాయలపాడు గ్రామపంచాయతీ పరిధిలోని బోయపాలెం గ్రామానికి చెందిన ముస్లిం మహిళలు బీసీలు డీకే పట్టాలు పొంది మూడు దశాబ్దాలకు సాగు చేసుకునే 150 ఎకరాల ప్రభుత్వ భూమిని గతంలో ముఖ్యమంత్రిగా డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి టెక్స్‌టైల్ పార్కు పేరుతో పేద ముస్లిం మైనార్టీలు బీసీలు సాగు



మాట్లాడుతున్న టీడీపీ, జనసేన నాయకులు

చేసుకునే భూమిని తీసుకోవడం జరిగిందని, అయితే మిగిలి ఉన్న సుమారు 7 ఎకరాల డీకే పట్టాలు కలిగిన ప్రభుత్వ భూమిని ఈ 150 కుటుంబాలకు సంబంధించిన వారు సాగు చేసుకుంటున్నారని, అయితే నేడు అధికారంలో ఉన్న జగన్మోహన్ రెడ్డి నా ఎస్సీలు నా మైనార్టీలు నా బీసీలు అని బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీల ఓట్లను గంపగుత్తగా వేయించుకొని రాష్ట్రవ్యాప్తంగా ఆయా వర్గాల కు చెందిన ఆస్తులను తనవారికి తన పార్టీవారికి సంక్రమించే విధమైన చర్యలు చేపట్టాడు అని ఆరోపణలు చేశారు. మండల పార్టీ అధ్యక్షుడు కామినేని సాయిబాబా మాట్లాడుతూ 150 కుటుంబాలు ఎనిమిది వందల మంది జీవితాలు ఆధారం అయిన ఈ భూమిని ఒక వ్యక్తికి కట్టబెట్టడం ఎంతవరకు సమంజసం అని దీన్ని ఎట్లా సమర్ధిస్తారని స్థానిక మండల వైసీపీ నాయకులకు మంత్రికి సూటిగా ప్రశ్నించారు పేద మధ్యతరగతి ముస్లిం కుటుంబాల పై స్థానిక మంత్రి ఔదార్యం చూపాలని గతంలో ఒక మారు భూమిని కోల్పోయారని నేడు ఉన్న కొంత భూమి కూడా కోల్పోతే వాళ్లు రోడ్లమీద పడతారని ఇప్పటికైనా ఆ భూమికి వారికి హక్కుదారులుగా కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ నెల్లూరి సదాశివరావు, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వ కార్యదర్శి షేక్ కరీముల్ల ,యడ్లపాడు మండల మాజీ ఎంపీపీ కందిమళ్ళ రఘురావమారావు, యడ్లపాడు సొసైటీ మాజీ అధ్యక్షులు మద్దినేని సుబ్బారావు , తెలుగు రైతు పల్నాడు జిల్లా అధ్యక్షుడు మద్దూరి వీరారెడ్డి రాష్ట్ర తెలుగుదేశం పార్టీ నాయకులు పోపూరి శ్రీనివాసరావు, మద్దూరి శ్రీనివాస్ రెడ్డి, రాట్నాల బాబురావు, షేక్ సిలార్,, జనసేన మండల పార్టీ అధ్యక్షుడు గళ్ళ వెంకటరావు, ప్రధాన కార్యదర్శి మేకల రామారావు మండల నాయకులు పాపసాని హనుమంతరావు తోట సాయి కటకం శ్రీనివాసరావు వీరాంజి సీతయ్య షేక్ మునీర్ హసన్, సాంబ, సూర్య, పసుపులేటి సాయి, వెంకటస్వామి, సాయి బుజ్జి, వీర మహిళలు పెద్దింటి సుమలత, ప్రసన్నలక్ష్మి తదిరులు పాల్గొన్నారు.

ప్రతి కార్యకర్త సైనికుల్లా పనిచేయాలి



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే యరపతినేని

గురజాల నవంబర్ 19 (ప్రభ న్యూస్) గురజాల పట్టణంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆదివారం గురజాల నియోజకవర్గం ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు పులిపాడు గ్రామస్తుల తో అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గురజాల నియోజకవర్గం లో ప్రతి కార్యకర్త రానున్న ఎన్నికలకు యుద్ధ ప్రాతిపదికన పనిచేయాలి అని అదేవిధంగా ప్రతి గ్రామంలో బాబు స్యూరిటి భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమని విజయవంతం చేయాలని అదేవిధంగా ప్రతి పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్ నమోదు కార్యక్రమంలో మన ఓట్లు తొలగించేందుకు ఆదికారపార్టీ వారు అనేక విధాలుగా ప్రయత్నాలు చేస్తుంటారు అని వాటిని గురించి మన ఓట్లు మనమే కాపాడుకోవాలి అని అన్నారు ఈకార్యక్రమంలో మండల కన్వీనర్ జమ్మిగుంపల లక్ష్మీనారాయణ, సినియర్ నాయకులు పులుకూరి కాంతారావు, పోటు నాగేశ్వరావు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతి



ఇందిరాగాంధీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

తాడేపల్లి, నవంబర్19(ప్రభ న్యూస్) ఉండవల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం భారత మాజీ ప్రధాని స్వర్గీయ ఇందిరా గాంధీ 106వ జయంతి కార్యక్రమం జరిగింది. ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ పార్టీ జిల్లా ఓబీసీ చైర్మన్ కుర్రా పున్నారావు హాజరయ్యారు. ఇందిరా గాంధీ చిత్రపటానికి చైర్మన్ పున్నారావు, నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పున్నారావు మాట్లాడుతూ శ్రీమతి ఇందిరాగాంధీ దేశానికి చేసిన సేవలు మరువరానివన్నారు. ఈ కార్యక్రమంలో సమన్వయ కమిటీ నాయకులు బొమ్మారెడ్డి శివసామిరెడ్డి, ఏలే హేమచంద్రరావు, సుధాకర్, శివ, ఆళ్లరాజు, కూర్మాల రాధిక, సిహెచ్ రాఘవరావు, పి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు



రంగవల్లులు దిద్దుతున్న విద్యార్థినులు

ప్రతిపాడు ప్రతినిధి, నవంబర్ 19, ప్రభ న్యూస్: వట్టిచెరుకూరు మండల కేంద్రంలోని శ్రీ వెంకటప్పయ్య, తిరుపతయ్య శాఖా గ్రంథాలయంలో ఆదివారం 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా విద్యార్థులకు ముగ్గుల పోటీలో నిర్వహించారు. ఈ పోటీలు శాఖ గ్రంథాలయాధికారి ఎన్.కనకదుర్గ ఆధ్వర్యంలో జరిగాయి. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఎంవీటి పిఎస్ బాసర కాన్సెప్ట్ స్కూల్ విద్యార్థినీలు ఈ పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. బాసర కాన్సెప్ట్ స్కూల్ విద్యార్థినీలు కె.పవిత్ర, కె.కీర్తన,ఎ. ప్రణవి ప్రధమ, ద్వితీయ, తృతీయ, స్థానాల్లోనూ గెలుపొందారు. అలాగే జడ్పీహెచ్ఎస్ పాఠశాలకు చెందిన విద్యార్థినిలు కె. యశ్వంత్ రతన్, వి. కుందన ప్రియ, రూపవాణి ప్రధమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. వీరికి నేడు జరగనున్న గ్రంథాలయ వారోత్సవాల ముగింపు సభలో బహుమతులు అందిస్తామని శాఖా గ్రంథాలయ అధికారి తెలియజేశారు.

నలుగురికి మంచి చేయాలనే ఆలోచన గొప్పది



వస్త్రాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే, ట్రస్ట్ సభ్యులు

దాచేపల్లి, నవంబరు 19(ప్రభన్యూస్): నలుగురికి మంచి చేయాలనే ఆలోచన ఎంతో గొప్ప విషయమని గురజాల ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి అన్నారు.ఆదివారం దాచేప ల్లి పట్టణం లో నగర పంచాయతీ మొట్టమొదటి ఛైర్మన్ మునగా రమాదేవి ప్రథమ వర్ధంతి సభలో పాల్గొన్న ఎమ్మెల్యే ఛైర్మన్ గా కొద్ది కాలం మాత్రమే పదవి లో ప్రజలు నాలుగు కాలాలపాటు గుర్తుంచుకునే అభివృద్ధి చేశారన్నారు.దురదృష్టం చిన్న వయసులో ఆమె మన నుండి దూరం కావటం బాధాకరమన్నారు. రమాదేవి పేరిట భర్త పున్నారావు ఆమె పేరిట చారిటబుల్ ట్రస్టు ఏర్పాటు చేయడం గొప్ప విషయమని ఎమ్మెల్యే పేర్కొన్నారు.చారిటబుల్ ట్రస్ట్ ద్వారా పేదలకు సేవలందించటం అభినందనీయమన్నారు.పున్నారావు మాట్లాడుతూ దాచేపల్లి నగర పంచాయతీ మొట్ట మొదటి ఛైర్మన్ గా మా సతీమణి కి ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు తెలిపారు.పదవి లో ఉన్న కొద్ది రోజుల్లోనే ఎమ్మెల్యే సహకారంతో పట్టణ ప్రజలు గుర్తుండిపోయే అభివృద్ధి చేశామన్నారు. రాజకీయాల్లో ఉన్నంత వరకు ఎమ్మెల్యే అడుగు జాడల్లో నడుస్తామన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాసు తో దివ్యాంగుల చిన్నారులకు వ,,,,,లు అందించారు.ఈ కార్యక్రమంలో వైసిపి పట్టణ అధ్యక్షుడు షేక్ టామటా సుభాని, నగర పంచాయతీ వైస్ ఛైర్మన్ కొమరాబత్తిన అన్నపూర్ణ విజయ్, కౌన్సిలర్లు క్రాంతి కుమార్, మార్కెట్ యార్డు మాజీ ఛైర్మన్ మునగా నిమ్మయ్య,వైసిపి జిల్లా ఉపాధ్యక్షుడు షేక్ జాకీర్ హుస్సేన్,మండల పార్టీ కన్వీనర్ కోట కృష్ణ జిల్లా మైనారిటీ సెల్ ఉపాధ్యక్షుడు షేక్ షైదా లు పాల్గొన్నారు.

రోడ్ల దుస్థితిపై టీడీపీ-జనసేన నిరసన



నిరసన తెలుపుతున్న తెలుగు యువత

నకరికల్లు, నవంబర్ 18 ప్రభ న్యూస్ : గుంతలు పడిన రోడ్డు పై బైఠాయించిన టీడీపీ -జనసేన శ్రేణులు గుంతల సత్తెనపల్లి కి దారేది.. గుంతల ఆంధ్రప్రదేశ్‌కు దారేది అంటూ ప్లకార్డులు చేతబట్టి నిరసన ఈ కార్యక్రమం లో సత్తెనపల్లి నియోజకవర్గతెలుగుయువత అధికార ప్రతినిధి యామగిరి రంజాన్ వలి నకరికల్లు మండలమైనార్టీ ఉప అధ్యక్షులు చిక్లీ వలి జనసేన ఉప అధ్యక్షులు సయ్యద్ నాగూర్ వలి చందా మాసాని సాంబయ్య లాలు మౌలాలి అన్న చాకిరీ శ్రీను పాల్గొన్నారు.

రూ.280కోట్లు ఇస్తానని... 28పైసలిచ్చారా?



కొలకలూరు సెంటరల్లో నిరసన తెలుపుతున్న టీడీపీ, జనసేన శ్రేణులు

తెనాలి, నవంబర్ 19 ప్రభా న్యూస్ : మంగళగిరి -తెనాలి రోడ్ అభివృద్ధికి 280కోట్లను ఇస్తానని లోకల్ ఎమ్మెల్యే భుజంతట్టి చెప్పిన జగన్ కనీసం 28 పైసలివ్వలేదని ఆలపాటి రాజేంద్రప్రసాద్ విమర్శించారు. ఆదివారం తెనాలి మండలం కొలకలూరు గ్రామంలో టిడిపి-జనసేన సంయుక్తంగా చేపట్టిన రోడ్ల దుస్థితి పైనిరసన కార్యక్రమంలో భాగంగా కొలకలూరు-గుంటూరు ప్రధాన రహదారి లో ఎంతో అధ్వానంగా తయారై ప్రయాణకులకు తీవ్ర ఇబ్బంది కలుగుతూ, ప్రమాదాలు జరుగుతూ ప్రాణాలు సైతం కోల్పోయే స్థితిలో ఉన్నాయని అన్నారు. అధికారంలోకి వచ్చి నాలుగు సంవత్సరాలైనా ఇచ్చిన మాట నిలబెట్టలేదని ఆయనిచ్చిన హామీలు వారు నడుపుకునే పత్రిక లో వచ్చిన వార్తలు చూసుకొని మాట తప్పింది మడమ తిప్పింది ఎన్నిసార్లో ఆత్మపరిశీలన చెసుకోవాలన్నారు.ఇక స్థానిక ఎమ్మెల్యే లోకనాథం ఉన్నాడంటే ప్రతిదానికి లోకల్ అంటే వచ్చిన వాటా పంచుకోవటానికి మాత్రమే లోకలా? అంటూ ఎద్దేవా చేశారు. గుంతల రోడ్లు బాగు చేయడానికి డబ్బులు లేవు. ప్రజలకూ ఈ నిరసన అసౌకర్యంగా ఉన్నా కానీ వాహనదారుల ప్రమాదాలకు గురై మృతి చెందుతుంటే మరమ్మత్తు చేపట్టె వరకు రోడ్ల దుస్థితిని తెలియజేసే నిరసన కార్యక్రమాలుకొనసాగిస్తామన్నారు.ఈ సందర్భంగా జనసైనికులు తెదేపా శ్రేణులు రోడ్లు రిపేర్ చేయలేని సీఎం జగన్ ,లోకల్ ఎమ్మెల్యే కు వ్యతిరేకంగా ఇరు పార్టీల నేతలు నాయకులు రోడ్డుపై బైఠాయించి పెద్ద ఎత్తున నినాదాలు చెశారు.విగ్రహాలకు తెనాలి బండ్ లకు మాత్రం కోట్ల రూపాయల ప్రజాధనం దుర్వినియోగం చేసే బదులు రెండు మండలాల్లో రోడ్లు ఎంత అద్వాన స్థితిలో ఉన్న కొలకలూరు గ్రామం లోని దళిత వాడల్లో రోడ్లను మరమ్మత్తులు చేయాలని ,సైకో సర్కారు మొద్దునిద్ర వదిలి రోడ్లు మరమ్మత్తు చేయాలని డిమాండ్ చేస్తూ నినదించారు. కార్యక్రమంలో జనసేన తెదేపా ల శ్రేణులు ఉన్నారు.

ముమ్మరంగా వరి కోత పనులు ప్రారంభం



వరికోత పనుల్లో నిమగ్నమైన రైతులు

కొల్లిపర, నవంబర్ 19, ప్రభ న్యూస్: ముమ్మరంగా రైతులు వరి పంటను హార్వెస్ట్ చేయటం ప్రారంభించారు. మండల పరిధిలోని పలు గ్రామాలలో వరి పంట అత్యధిక దిగుబడిని ఇస్తుందని రైతులు ఆశిస్తున్నారు. వాతావరణం రైతులకు అనుకూలించినట్లయితే చేతికొచ్చిన పంట రైతు కష్టం ఫలిస్తుందని భావిస్తున్నారు. మధ్య దళారులు రూ.1700కు కొనుగోలు చేస్తున్నట్లు రైతులు చెబుతున్నారు. దిగుబడి సుమారు 30-40 బస్తాల వస్తుందని అంటున్నారు. గతేడాదితో పోల్చుకుంటే ఈ యేడు అధిక ధరలు ఉంటాయని ఆశాభావాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఎరువుల నిర్వహణ, పురుగుమందుల స్ప్రే, కూలీలు, యాంత్రికరణ ఖర్చులు వంటి అత్యధికంగానే ఖర్చు చేసినట్లు రైతులు వాపోతున్నారు. ఏదేమైనా వాతావరణం కనీసం 20 - 30 రోజుల వరకు ఎటువంటి వర్షపాతం లేకపోయినట్లయితే రైతు మంచి ఫలితాలను పొందుతాడని పలు రైతులు పోతున్నారు

విద్యార్థులకు ముగ్గుల పోటీలు



ముగ్గుల పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

తాడేపల్లి,నవంబర్19(ప్రభ న్యూస్) : 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో 6 వ రోజు విద్యార్థులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు.ఈ పోటీలకు స్థానిక హై స్కూల్ ప్రైమరీ స్కూల్ రవీంద్ర భారతి స్కూల్ శ్రీ భగవాన్ స్కూల్ నుంచి విద్యార్థినిలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆదిలక్ష్మి గ్రంథాలయ అధికారి షేక్ నాగూర్ పాల్గొన్నారు.

మాదిగల వన సమారాధన



హెూంమంత్రికి పుష్పగుచ్ఛం ఇస్తున్న ప్రకాష్

తాడేపల్లి, నవంబర్ 19(ప్రభ న్యూస్): జక్కంపూడి కొత్తూరు తాడేపల్లి మాదిగల వన సమారాధన కార్యక్రమం లో భాగంగా తాడేపల్లి పట్టణం వైఎస్ఆర్ కాం గ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం ముది గొండ ప్రకాష్ ని ఆహ్వానిం చారు. ఈ సందర్భంగా రాష్ట్ర హోం మంత్రి వర్యులు తానేటి వనిత ని మర్యాదపూర్వకంగా కలిశారు.

ఘనంగా గంగానమ్మ కొలుపుల జాతర



కొలుపులు నిర్వహిస్తున్న గ్రామస్తులు



కొలుపులులో పాల్గొన్న వైసీపీ నాయకులు

కొల్లిపర, నవంబర్ 19, ప్రభ న్యూస్:-అంగరంగ వైభవంగా మండల కేంద్రంలోని గంగానమ్మ కొలుపుల జాతరను ఆదివారం గ్రామ పెద్దలు హిందువు ముస్లిం సోదరులు కలసి ప్రారంభించారు. తొలి కొలుపుల లో భాగంగా వెలుగు భవన్ వద్ద రావి చెట్టుకు పూజల నిర్వహించి మారెమ్మ మద్ది రావమ్మ ప్రతిమను తయారుచేసి ఊరేగింపు గా పురం వద్దకు అమ్మవారిని తీసుకువచ్చారు. అనంతరం భీమవరపు వారి గ్రామ బండని గ్రామ పెద్దలు పురవీధుల వెంబడి సంబరాలతో బాణసంచా పేల్చుకుంటూ తప్పెట్లు మేడ తాళాలతో సంబరాలను చేస్తుంటే గ్రామ ప్రజల బంధుమిత్రుల ఆనందానికి అవధులు లేకుండా పోయిందని చెప్పటంలో ఎటువంటి సందేహం లేదు.

కొలుపులు జాతరలో వైసీపీ నాయకులు : కొల్లిపర లో గంగానమ్మ కొలుపుల జాతరను అత్యంత వైభవంగా నిర్వహిస్తున్న సందర్భంగా ఆదివారం మధ్యాహ్నం స్థానిక శాసనసభ్యులు అన్నాబత్తుని శివకుమార్ సంబరాలలో పాల్గొన్నారు. గ్రామ పెద్దలు నిర్వహించుకునే ఈ సంబరానికి ఎంతో ప్రాధాన్యత చోటు చేసుకోవడంతో కులమతాలకు అతీతంగా ఎటు వంటి భేదాభిప్రాయాలు చేసుకోవటం గ్రామ ప్రజలకు ఆనవాయితీగా వస్తూ ఉండటంతో గ్రామంలో పాడి పంటలకు గ్రామదేవత ఆశీర్వదిస్తుందని గ్రామ ప్రజల నమ్మకం అని గ్రామ పెద్దల నమ్మకం ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు అవుతూ పోతిరెడ్డి, ఎంపీపీ భీమవరపు పద్మావతి సంజీవరెడ్డి, గ్రామ పార్టీ కన్వీనర్ భీమవరపు శివ కోటిరెడ్డి, మాజీ ఉపసర్పంచ్ గుదిబండి కృష్ణారెడ్డి, వైఎస్ఆర్సిపి నాయకులు చంచల రామిరెడ్డి, ఈదా యశ్వంత్ రెడ్డి, వెంకట్ రెడ్డి, గుదిబండి చిన్న వెంకటరెడ్డి, అవుతూ కృష్ణారెడ్డి, గుది బండి శ్రీనివాస్ రెడ్డి, న్నెర్ల కుటుంబరెడ్డి, కళ్ళం వీరారెడ్డి, వంగ బూసి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయ వారోత్సవాలు



ఇందిరాగాంధీ చిత్రపటానికి నివాళి

ప్రత్తిపాడు నవంబర్ 19 (ప్రభ న్యూస్): ప్రత్తిపాడు శాఖ గ్రంథాలయంలో గ్రంథాలయ అధికారి బి.అరుణ ఆధ్వర్యంలో ఆదివారం గ్రంథాలయ వారోత్సవాల నిర్వహించారు. మహిళా దినోత్సవం పురస్కరిం చుకొని మాజీ ప్రధాని ఇందిరాగాంధీ చిత్రంపటానికి నివాళులర్పించారు. దిశా చట్టం- మహిళా సాధికారత పై అవగాహన కల్పించారు. అనంతరం ముగ్గుల పోటీలు నిర్వహించి బహుమతులు ఇవ్వటం జరిగినది.

సత్తెనపల్లి కోడెల అడ్డా...



ఇంటింటికి మీ కోడెల కార్యక్రమంలో శివరాం

నకరికల్లు, నవంబర్ 18 ప్రభ న్యూస్ : సత్తెనపల్లి నియోజకవర్గం నకరికల్లు మండలం గుండ్లపల్లి గ్రామం లోఇంటింటికి మీ కోడెల కార్యక్రమంలో యువనేత డాక్టర్ కోడెల శివరాం స్పష్టం ఎవరు ఎన్ని కుట్రలు కుతంత్రాలు చేసిన సత్తెనపల్లి గడ్డ... కోడెల అడ్డా... అనేది తథ్యమని సత్తెనపల్లి తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ నాయకులు యువనేత డాక్టర్ కోడెల శివరాం స్పష్టం చేశారు. ఇంటింటికి మీ కోడెల కార్యక్రమంలో భాగంగా నకరికల్లు మండలం గుండ్లప ల్లి గ్రామంలో సత్తెనపల్లి తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ నాయకులు యువనేత డాక్టర్ కోడెల శివరాం విస్తృతంగా పర్యటించారు. తమ అభిమాన నాయకుని కుమారుడు యువనేత డాక్టర్ కోడెల శివరాం తమ గ్రామంలోకి వస్తున్నారని తెలుసుకున్న ముస్లిం యువత అధిక సంఖ్యలో ఎదురెళ్లి మరి సాదర స్వాగతం పలికారు. ఈ సందర్భంగా యువ నేత డాక్టర్ కోడెల శివరామ్ మాట్లాడుతూ రాబోయే 2024 ఎన్నికల్లో సత్తెనపల్లి నియోజకవర్గం నుండి తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా తాను పోటీలో ఉండడం ఖాయమని కోడెల అభిమానులు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు కాక ప్రజాభిమానంతో గెలుపొంది అసెంబ్లీలో అడుగు పెట్టడం కూడా అంతే తథ్యం అన్నారు. ఊసరవెల్లి రాజకీయాలు, స్వార్థ రాజకీయాలు, కుల రాజకీయాలు చేసే నాయకుల్ల రోజుకో జెండా మోయడం కోడెల రక్తంలో లేదన్నారు. చంద్రబాబు నాయకత్వంలో, తెలుగుదేశం పార్టీ ఆశీస్సులతో రాబోయే ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలిచి ప్రజాసేవకు సిద్ధంగా ఉన్నానని యువ నేత డాక్టర్ కోడెల శివరాం తెలిపారు. అనంతరం గ్రామంలోని ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వ తీరును ఎండగడుతూ తెలుగుదేశం నాయకత్వాన్ని బలపర చాలని తెలుగుదేశం పార్టీ మేనిఫెస్టోను వివరిస్తూ ప్రజల కష్టసుఖాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో కోడెల వెంట తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు, కోడెల అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

జగన్‌ను ఓడించడం ఎవరి తరం కాదు



గృహసారధుల సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి అంబటి

గృహ సారధుల సమావేశంలో మంత్రి అంబటి

సత్తెనపల్లి,నవంబర్19(ప్రభన్యూస్) : సొంతగా పార్టీ పెట్టుకున్నావు పోటీ చెయ్యి, గెలువు, ముఖ్యమంత్రి కావాలని ప్రయత్నం చెయ్, అంతేగాని ఎవర్నో ముఖ్యమంత్రి చేయడానికి నువ్వు పార్టీ పెట్టటం ఏంటి, మోసగాళ్లకు మద్దతు ఇవ్వటం ఏంటి, ఇలా కనీస రాజకీయ అవగాహన లేని పవన్ లాంటి వ్యక్తిని నమ్మి ఆయన వెంట ఎలా వెళ్లాలో ఆలోచించమని అడుగుతున్నానని రాష్ట్ర జలవనరుల శాఖామంత్రి అంబటి రాంబాబు విమర్శించారు. చంద్రబాబు మాయల మరాఠీ అని, ఒక మోసగాడు అని,పవన్ కిరాయి కోటిగాడని, వీళ్లిద్దరూ కలిసినా జగన్ ఓడించడం ఎవరి తరం కాదని మంత్రి నిప్పులుచేరిగారు .ఆదివారం వైఎస్ఆర్సిపి కార్యాలయంలో నియోజకవర్గస్థాయి సచివాలయ కన్వీనర్ల ,గృహసారథుల ప్రత్యేక సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ నాయకులు చల్లంచర్ల సాంబశివరావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మంత్రి అంబటి మాట్లాడుతూ ఒక రాజకీయ పార్టీ ఇంకో పార్టీకి మద్దతు ఇవ్వాలంటే సహేతుక కారణాలుండాలన్నారు. చంద్రబాబు నాయుడు గత ఎన్నికల ముందు డ్వాక్రా రుణమాఫీ, రైతు రుణమాఫీ, నిరుద్యోగ భృతి ఇస్తానని ప్రజలను మభ్యపెట్టి మోసం చేసి గద్దె నెక్కాడన్నారు. అధికారం చేపట్టాక హామీలను విస్మరించి, ప్రజలను వంచన చేశాడని విమర్శించారు.ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన మొదటి రోజు నుంచే హామీలను అమలు చేయటం మొదలుపెట్టారన్నారు. జగన్ 98 శాతం హామీలను అమలు చేసి చరిత్రలో నిలిచిపోయాడన్నారు.ఈనెల 27 వ తేదీన సత్తెనపల్లిలో సామాజిక సాధికార (బస్సు)యాత్ర జరుగుతుందన్నారు. యన్నాదేవి వద్ద నుండి పాదయాత్ర ప్రారంభమై తాలూకా సెంటర్లో బహిరంగ సభ జరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని శ్రేణులకు ఆయన పిలుపునిచ్చారు. గుంటూరు మిర్చి యార్డ్ చైర్మన్ నిమ్మకాయల రాజనారాయణ మాట్లా డుతూ వైయస్సార్సిపి కార్యక్రమాలను, ప్రభుత్వ పథకాలను మంత్రి అంబటి సమర్థవంతంగా అమలు చేస్తున్నారన్నారు . ఇక్కడ అంబటిని అక్కడ జగన్ ను గెలిపించేందుకు మనమందరం చిత్తశుద్ధితో కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజా ప్రతినిధులు, నియోజవర్గ స్థాయి నాయకులు, మండల కన్వీనర్లు, వైయస్సార్సిపి అనుబంధ విభాగాల బాధ్యులు ,సచివాలయ కన్వీనర్లు , గృహ సారథులు, తదితరులున్నారు.


అస్తవ్యస్త రోడ్లపై బైఠాయించి నిరసన తెలుపుతున్న నసీర్, నేరేళ్ల తదితరులు

అభివృద్ధి నిల్..అవినీతి ఫుల్

తూర్పు టిడిపి ఇన్చార్జి మొహమ్మద్ నసీర్

గుంటూరు అర్బన్,నవంబర్19 (ప్రభన్యూస్) : తెలుగుదేశం,జనసేన పార్టీల రాష్ట్ర పార్టీ కార్యాలయం ఆదేశాల మేరకు గుంటూరు తూర్పు నియోజకవర్గం లో రెండవ రోజు అధ్వాన్న స్థితిలో ఉన్న రోడ్లపై టిడిపి గుంటూరు తూర్పు నియోజకవర్గం ఇంచార్జ్ మొహమ్మద్ నసీర్ ఆధ్వర్యంలో జనసేన సమన్వయ కమిటీ ఇన్చార్జ్ నేరెళ్ల సురేష్ ఆధ్వర్యంలో స్థానిక పొన్నూరు రోడ్ లోని ట్యాంకులు వద్ద అధ్వానంగా ఉన్న రోడ్ల దగ్గర వినూత్న రీతిలో నిరసన వ్యక్తం చేసిన టిడిపి జనసేన నాయకులు కార్యకర్తలు.ఈ సందర్బంగా నసీర్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఏ ఘనకార్యం చేశారని చెప్పి జగన్మోహన్ రెడ్డి అవసరం ఉందో ఒక్కసారి రాష్ట్ర ప్రజలు ఆలోచించాలన్నారు. రాష్ట్రాన్ని అప్పులు కుప్పగా మార్చినందుకా రాష్ట్రంలో రాష్ట్రానికి సంజీవినిగా ఉన్నటువంటి పోలవరం ప్రాజెక్టును పూర్తి చేయనందుకా రాష్ట్రంలో నిరుద్యోగ సమస్యను పూర్తిగా రూపుమాపనందుక అని పేర్కొన్నారు.అభివృద్ధికి సూచిక ఉన్నటువంటి అమరావతిని నాశనం చేసినందుకా అని అన్నారు. రాష్ట్ర ప్రజలు ఒక్కసారి ఆలోచించాలి ఈరోజు రాష్ట్రంలో నాలుగున్నర సంవత్సరాల్లో ఒక్క తట్ట మట్టి వేయనటువంటి దద్దమ్మ ప్రభుత్వం ఈ జగన్మోహన్ రెడ్డి అని విమర్శించారు. ప్రభుత్వం ముఖ్యంగా ఎక్కడో కాదు గుంటూరు తూర్పు నియోజకవర్గంలో ప్రధాన రహదారిగా ఉన్నటువంటి పొన్నూరు రోడ్డు దుస్థితి దుర్భరంగా ఉందన్నారు. కార్యక్రమంలో టీడీపీ కార్పొరేటర్లు యల్లావుల అశోక్,ముప్పవరపు భారతి, పోతురాజు సమత,ఉస్మాన్, జమీర్,కరీముల్లా,రఫీ, కొనకల్ల సత్యం,శ్రీను నాయక్, కొత్తూరు వెంకట్,మహంకాళి నరసింహారావు, పద్మావతి,గుడిపల్లి వాణి, మువ్వా శైలజ,ఖలీల్,నరేంద్ర, ఖలీల్,ఉప్పుటూరు వెంకటేష్,బట్ట రాజా, అన్వర్,ఫరూక్,జనసేన నాయకులు ఆళ్లహరి,సోమిశెట్టి నవీన్,చిరంజీవి,సోమి ఉదయ్ కుమార్,సుధా నాగరాజు,తోటకార్తీక్,జనగాం మల్లేశ్వరి,బొమ్మ కంటి కవిత,అయూబ్ ఖాన్, మహమ్మద్ భాషా,గడదాసు అరుణ,సేలం మోహన్, నెల్లూరు రాజేష్,బందెల నవీన్ బాబు,పులిగడ్డ గోపి, మహంకాళి శ్రీనివాసరావు, బొందిలి నాగేంద్ర సింగ్,ఫణి కుమార్ శర్మ,వీర మహిళలు, టీడీపీ జనసేన నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కృష్ణా నదిలో వేలాది మంది భక్తులు పుణ్యస్థానాలు

పంచారామాల భక్తులతో కిక్కిరిసిన అమరేశ్వరాలయం

అమరావతి, నవంబర్ 19 (ప్రభ న్యూస్) కలియుగ కైలాసంగా పేరుగాంచిన పుణ్యక్షేత్రమైన అమరావతి అమరేశ్వరాలయం కార్తీక మొదటి ఆదివారం పంచారామాల భక్తులతో కిక్కిరిసి పోయింది. ఆదివారం తెల్లవారుజామునకే పంచారామ క్షేత్రాల సందర్శన బస్సులు భారీగా అమరావతి తరలిరావడంతో వేలాదిమంది భక్తులు కృష్ణా నది తీరంలో దేవాలయ అధికారులు ఏర్పాటు చేసిన జల్లు స్థానాలు ఆచరించి దైవ దర్శనం కోసం క్యూ లైన్ లలో వేచి ఉన్నారు. తెల్లవారుజాము మూడు గంటలకే ఆలయ అర్చకులు తొలుత స్వామి వారి పేర అభిషేకాలు నిర్వహించిన పిమ్మట భక్తుల దర్శనార్థం కైలాస ద్వారాన్ని తెరిచి భక్తులకు స్వామివారి దర్శన భాగ్యం కల్పించారు. భక్తులు అమరేశ్వరునికి అభిషేకాలు, బాల చాముండేశ్వరి అమ్మవారికి కుంకుమార్చన పూజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. మహిళలు కృష్ణానది తీరంలో, జ్వాలాముఖి అమ్మవారి గుడి సమీపంలో, ఉసిరికాయల చెట్టు కింద దీపాలు వెలిగించి కార్తీక దామోదరానికి పూజలు నిర్వహించారు. కొందరు మహిళలు నదీ తీరంలో దీపాలు వెలిగించి నదిలో వదిలి తమ భక్తి ప్రవర్తలను చాటుకున్నారు.కార్తీక మాసం మొదటి ఆదివారం కావడంతో భక్తులతో అమరేశ్వరాలయం, ధ్యాన బుద్ధ ప్రాజెక్ట్, పురావస్తు సంగ్రహాలయం (మ్యూజియం), మహా చైత్యం సందడి సందడిగా మారింది. అమరేశ్వరాలయం, స్థాన ఘట్లలో పారిశుధ్య సమస్య తలెత్తకుండా దేవాలయ అధికారులు ఎప్పటికప్పుడు శుభ్రం చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అమరావతి సీ.ఐ ఏ.వి బ్రహ్మం ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు.


కార్తీక దామోదరునికి పూజలు నిర్వహిస్తున్న భక్తులు

కృష్ణానదిలో నీరు సరిపడాలేదు...

కార్తీక మాసం సందర్భంగా నదిలో పుణ్య స్థానం చేయటం పుణ్యఫలమణి భావించిన భక్తులకు అమరావతి కృష్ణా నది వద్ద నీరు సక్రమంగా లేకపోవడంతో కొంత నిరాశ కలిగించింది. నదిలో నీరు కలుషితంగా కనపడటం, లోతు తక్కువగా ఉండటం తో భక్తులు కృష్ణా జలాలను నెత్తిమీద చల్లుకొని నదీ తీరంలో ఏర్పాటు చేసిన జల్లు స్థానాలు ఆచరించారు. ఇప్పటికైనా అధికారులు, పాలకులు స్పందించి కార్తీక మాస భక్తులు పుణ్య స్థానాలు ఆచరించే విధంగా నీటిని విడుదల చేయాలని భక్తులు కోరుతున్నారు.


రామారావు కుటుంబసభ్యులను పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే యరపతినేని

రామారావు కుటుంబానికి యరపతినేని పరామర్శ

గురజాల నవంబర్ 19(ప్రభ న్యూస్) : గురజాల మండలం కొత్త అంబాపురం గ్రామంలో శనివారం రోజున అనుమానస్పదంగా మృతి చెందిన కొత్త అంబాపురం గ్రామ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ప్రత్తి రామారావు కుటుంబ సభ్యులు పరామర్శించేందుకు వారి నివాసానికి విచ్చేసి కుటుంబ సభ్యులను పరామర్శించిన గురజాల మాజీ శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు రామారావు కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పటం జరిగింది.అనంతరం పోస్టుమార్టం నిమిత్తం గురజాల పట్టణంలోని గవర్నమెంట్ హాస్పిటల్ నందు ఉంచిన ప్రత్తి రామారావు గారి భౌతిక కాయాన్ని సందర్శించి, నివాళులర్పించి, మృతికి గల కారణాలను పోలీసు వ్యవస్థ నిస్పక్షపాతంగా వ్యవహరించి దర్యాప్తు చెయ్యాలని పోలీస్ డిపార్ట్మెంట్ వారిని యరపతినేని కోరటం జరిగింది. ఈకార్యక్రమంలో గురజాల మండలం తెలుగు దేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

సాగర్ మాత ఆలయం భక్తులతో కిటకిట


తేరు ప్రదక్షిణలో పాల్గొన్న ఫాదర్ బాలసాగర్ తదితరులు

విజయపురిసౌత్, నవంబర్19(ప్రభన్యూస్): నాగార్జునసాగర్లోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన సాగరమాత ఆలయంను ఆదివారం పలువురు భక్తులు సందర్శించారు. ఆలయ విచారణ గురువులు ఫాదర్ ఫామిశెట్టి జోసెఫ్ బాలసాగర్ ఆధ్వర్యంలో ప్రత్యేక దివ్యబలి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఫాదర్ బాలసాగర్ సాగర్ మాత భక్తులకు దైవ సందేశం అందించారు. సాగర్ మాత ఆలయానికి తెలుగు రెండు రాష్ట్రాల నుండి భక్తులు భారీగా తరలివచ్చి ప్రత్యేక ప్రాజలో పాల్గొన్నారు. ఈ నేపథ్యంలో సాగరమాత భక్తులు ప్రక్కనే గల పవిత్ర కృష్ణా నదిలో పుణ్యస్నానాలు ఆచరించి ఆలయానికి చేరుకొని మొక్కుబడులను తీర్చుకున్నారు. అనంతరం ఫాదర్ బాలసాగర్ నేతృత్వంలో నిర్వహించిన ప్రత్యేక దివ్య బలిపూజలో పాల్గొని తల్లి మరియమాత ఆశీస్సులు పొందారు. అనంతరం నిర్వహించిన తేరు ఊరేగింపు కార్యక్రమంలో ఫాదర్ బాలసాగర్ తో పాటు సాగరమాత భక్తులు పాల్గొన్నారు.